మన
# నేషనలిస్ట్ వాయిస్
## తెలుగు దిన పత్రిక

RNI : TGTEL / 25 / A4284

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 69 | 03 మంగళవారం, ఫిబ్రవరి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను

మన నేషనలిస్ట్ వాయిస్

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.




## చీరల గురించి కాదు..
# బడ్జెట్‌పై చర్చించండి

**సోషల్ మీడియా వార్తలపై నిర్మలమ్మ అసహనం**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి2(నేషనలిస్ట్ వాయిస్) :**

ఏటా బడ్జెట్ వేళ ఆర్థిక కేటాయింపుల పైనే కాకుండా.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ధరించే చీరల పైనా అందరి దృష్టి ఉంటుంది. ఎందుకంటే ఆమె చేనేతకు సంబంధించిన ప్రత్యేకించిన చీరలను ధరిస్తారు. అలాగే ఎంతో హుందాగా దర్శనమిస్తారు. ఈ సందర్భంగా ఏటా ఆమె ధరించే చీరలపై చర్చ సాగుతూనే ఉంటుంది. దేశ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా ఆమె ఎంచుకునే చీరల పైనా చర్చలు జరుగుతాయి. ప్రతి ఏడాది బడ్జెట్ సమయంలో తన చీరలపై జరుగుతోన్న చర్చలపై ఆర్థికమంత్రి అసహనం వ్యక్తంచేశారు. ప్రతి సంవత్సరం బడ్జెట్రోజు నేను ఏం ధరించబోతున్నా ననే ప్రశ్నలు నాకు ఒత్తిడిగా మారుతున్నాయన్నారు. 'ఎందుకు ఇలా ప్రశ్నలతో వేధిస్తున్నారు? ఒకవేళ బ్జడెట్ ప్రవేశపెట్టేది పురుష మంత్రులైతే వారిని కూడా ఇలాగే వారి దుస్తుల గురించి అడిగేవారా? నేను ధరించే చీరను కూడా బ్జడెట్‌లో ఒక అంశంలా మార్చేస్తున్నారు' అంటూ సీతారామన్ అసహనం వ్యక్తంచేశారు.

మిగతా 2లో...

## లోక్‌సభలో రాహుల్
# ప్రసంగంపై గందరగోళం

**నరవణె పుస్తకంలోని వ్యాఖ్యల ఉల్లేఖిన**

**అడ్డుకున్న మంత్రులు రాజ్‌నాథ్, అమిత్ షా**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 2(నేషనలిస్ట్ వాయిస్) :**





రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా లోక్‌సభలో సోమవారంనాడు గందరగోళం తలెత్తింది. విపక్ష నేత రాహుల్ గాంధీ తన ప్రసంగంలో ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణెళి రాసిన పుస్తకంలోని ఒక వాక్యాన్ని ప్రస్తావించడంతో గందరగోళం చెలరేగింది. వెంటనే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రాహుల్ ప్రసంగాన్ని అడ్డుకున్నారు. నరవణెళి పుస్తకం ఇంకా పబ్లిష్ కాలేదని, ప్రచురితం కాని పుస్తకం నుంచి వ్యాఖ్యలను పార్లమెంటరీ ప్రొసీడింగ్స్‌లో ఎలా ప్రస్తావిస్తారని నిలదీశారు. స్జబెక్ట్‌పై మాట్లాడాలన్నారు. రాజ్‌నాథ్ సింగ్ లేవనెత్తిన అభ్యంతరాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సమర్థించారు. 'మ్యాగజైన్ ఏదైనా రాయవచ్చు. పుస్తకం అధికారికంగా ప్రచురితం కానప్పుడు దానికి విశ్వసనీయత ఉండదు' అని అన్నారు. విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ రాహుల్ మాట్లాడటం సరికాదన్నారు. పార్లమెంటరీ విధివిధానాలను పాటించాలని సూచించారు. దీంతో స్పీకర్ జోక్యం చేసుకుని ఆ పుస్తకం ఎక్కడుందో చూపించాలని అడిగారు. ప్రతిపక్ష నేతగా మీరు ఆరోపణలు చేస్తున్నారే కానీ సభ నిబంధనలను పాటించడం లేదన్నారు.

## అడ్డంగా సంపాదించి..
## అధికార దుర్వినియోగం చేసి
# వేలకోట్లు కూడాబెడితే
# ప్రశ్నించవద్దా

**- బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ సిఎం రేవంత్ - రావినారాయణరెడ్డి లాంటి నేతలు అరుదని కితాబు**





**హైదరాబాద్,ఫిబ్రవరి2(నేషనలిస్ట్ వాయిస్) :**

తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించి, అక్రమంగా సంపాదించిందని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు, వేల కోట్ల వ్యాపారాలు మీకెలా వచ్చాయి..? బీఆర్ఎస్ నేతలు చేయాల్సిన తప్పులన్నీ చేశారు. నేరాలు చేస్తాం.. ప్రశ్నించవద్దని మీరెలా అంటారు? అక్రమ మార్గాలు ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా విచారణ తప్పదని సీఎం స్పష్టం చేశారు. రావినారాయణ రెడ్డి స్మారక కార్యక్రమంలో సిఎం మాట్లాడారు. రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో తాము పనిచేస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రావి నారాయణరెడ్డి పురస్కారాన్ని జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సీఎం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. నిజాం పాలకులకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి పోరాటం చేశారు. నాడు ప్రజల కష్టాలు, రాచరిక పోకడలు, అరాచక చర్యలపై పోరాడారు. 500 ఎకరాల భూమిని పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారు. స్వేచ్ఛను హరించి, హక్కులకు భంగం కలిగిస్తే తిరుగుబాటు వస్తుంది. ప్రజల తిరుగుబాటు సాయుధ పోరాటంగా మారుతుందని ఆయన చాటి చెప్పారు. 60 ఏళ్లు వచ్చేసరికి రాజకీయ పదవీ విరమణ చేసిన గొప్ప నాయకుడు రావి నారాయణరెడ్డి. ప్రజల నుంచి తిరస్కారం పొందినా.. నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవడం లేదు. రావి నారాయణ రెడ్డి నేషనల్ అవార్డు పొందడం ఎంతో గొప్పదిగా భావిస్తానని అవార్డు గ్రహీత జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. రావి నారాయణ రెడ్డి నిత్య చైతన్య స్ఫూర్తి అని కొనియాడారు. సొంత ఆస్తులను ప్రజలకు పంచిన మహానుభావుడని ప్రశంసించారు.

02

# భారత్ సరి హద్దుల్లోకి చైనా చొరబాట్లు

**ఆర్మీ మాజీ చీఫ్ నరవణెళి పుస్తకంలో వెల్లడి**

**బుల్లెట్ ట్రైన్ హబ్‌గా హదరాబాద్**

**సభలో మాట్‌అలాడకుండా అడ్డుకున్నారు: రాహుల్**

## పట్టణాల్లో కాంగ్రెస్‌నే
# గెలపించండి

**బిఆర్ఎస్‌ను ఓడిస్తేనే అభివృద్ధి సాధ్యం**

**బిజెపికి 8మంది ఎంపిలున్నా రాష్టానిక్రి శూన్యం**

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపు**

**జయశంకర్ భూపాలపల్లి,ఫిబ్రవరి2 (నేషనలిస్ట్ వాయిస్) :**



రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టణ ప్రాంత ప్రజలకు ఒరిగిందేమీ లేదని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు.

మిగతా 2లో



## రాష్ట్రంలో హింసను
# ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు

**- అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు - ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ.. మనకీ తేడా ఉండదు - లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా అడ్డంగా దొరికిపోయింది**

**- అందుకే ఫ్రస్టేషన్‌లో నానా యాగీ చేసే ప్రయత్నాలు - వైకాపా కుట్రలతో టిడిపి నేతలు జాగ్రత్తగా ఉండాల్సిందే - పార్టీ నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్**

**అమరావతి,ఫిబ్రవరి2(నేషనలిస్ట్ వాయిస్) :**

రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు పన్నుతోందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. అధికారం కోల్పోయామనే అసహనంతోనే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోందని.. అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో సీఎం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులపై వైకాపా పుట్టింది. ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ.. మనకీ తేడా ఉండదని చంద్రబాబు అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా అడ్డంగా దొరికిపోయింది. రాష్ట్ర ప్రజలంతా ఆ పార్టీని ఛీదరించుకుంటున్నారు.

మిగతా 2లో...

## మేడారం జాతర విజయవంతం
**ఊహించిన దానికన్నా పెరిగిన భక్తుల రాక**
**మంత్రి సీతక్క వెల్లడి**

**ములుగు,ఫిబ్రవరి2(నేషనలిస్ట్ వాయిస్)**

మేడారం సమక్క – సారక్క అమ్మవార్ల మహాజాతర విజయవంతం అయిందని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) పేర్కొన్నారు. జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. భక్తులకు చిన్న చిన్న అసౌకర్యాలు కలిగినందుకు చింతిస్తున్నామన్నారు.

# సంపాదకీయం

## మసిపూసి మారేడుకాయ !

మసిపూసి మారేడుకాయ చేయడమంటే ఇదే. దేశంలో ప్రజల ఆకలిబాధలను, పరిస్థితులను,రోదనలను పట్టించుకోకుండా బడ్జెట్ యధావిధిగా ప్రవేశ పెట్టారు. గత 9 ఏళ్లుగా నిర్మలా సీతారామన్ బడ్జెట్ వల్ల దేశంలో మార్పులు ఏమైనా వచ్చాయా అని చర్చిస్తే..వచ్చాయనే చెప్పాలి. దేశంలో ఆర్థిక మందగమనం సాగుతోంది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గింధి. నిత్యాసవర వస్తువులతో పాటు అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగాయి. ముఖ్యంగా ఔషధాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కోవిడ్ తరవాత ధరలను పరిశీలిస్తే 200 నుంచి 500 శాతం వరకు ఔషధాల ధరలు పెరిగాయి. సామాన్యులు వైద్యం చేయించుకునే మాటెలా ఉన్నా..మందులు కొనుక్కుని వేసుకునే దిక్కులేకుండా పోయింది. మరి బడ్జెట్ ప్రగతిశీలమైతే ఇవన్నీ ప్రభావం చూపాలి. చూపడం లేదంటే బడ్జెట్‌తో ప్రజలకు ఒరిగిందేమీ లేదని గుర్తించాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మార్పురావడం లేదు. ప్రజల చేతుల్లో డబ్బులు ఆడడం లేదు. సంపాదించింది తిండికి కూడా సరిపోవడం లేదు. ఇలా నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి సామాన్యులను నిజంగానే వంచించింది. ఒకదాని తరువాత ఒకటిగా చోటుచేసుకుంటున్న అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ ఆర్థిక సర్వే చేసిన హెచ్చరికలను సైతం బేఖాతరు చేసింది. కొద్దిమంది కోటీశ్వరుల ప్రయోజనాలను రక్షించేదిగా మాత్రమే బడ్జెట్ ఉంది. వరుసగా తొమ్మిదవసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలోఘనంగా చెప్పిన 'సంస్కరణల ఎక్స్‌ప్రెస్' నిర్దాక్షిణ్యంగా సగటుజీవి పైనుండి దూసుకెళ్ళింది. ఫలితం 53,47,315 కోట్ల రూపాయల బడ్జెట్ సామాన్యులను ప్రమాదంలోకి నెట్టింది. కార్పొరేట్లకు, కోటీశ్వరులకు రాయితీలు, వరాల వర్షం కురిపించి నప్పుడు గుర్తుకురాని ఆర్థిక క్రమశిక్షణ కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు, మధ్య తరగతి ప్రజానీకానికి మాత్రం గుర్తు చేశారు. దేశంలోని కోటానుకోట్ల జనానికి మేలు చేసేదిలా బడ్జెట్ లేదన్నది ముమ్మాటికీ నిజం. ప్రతిపక్ష సభ్యులు మొదలు, ఆర్థిక సంస్కరణ అభిలాషులు సైతం దీనిని అంగీకరిం చారు. ఫలితంగా వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, ఆరోగ్యం, సామాజిక సంక్షేమం ఇలా ఒకటేమిటి?అన్ని రంగాల సాధారణ ప్రజానీకానికి సంబంధించిన పథకాల కేటాయింపుల్లో కోతలు పడ్డాయి. చివరికి, మహిళా సంక్షేమం, అభివృద్ధి కోసం కేటాయించే 'జెండర్ బ్జడెట్'కూ నిధులలోనూ కోత పెట్టడం మోడీ సర్కారు తీరుకు నిదర్శనం. దీంతో రానున్న రోజుల్లోనూ నిరుద్యోగం, అధికధరలు, జీవన వ్యయాలు పెరగడం, ఉపాధి కోత వంటి కష్టాలు తప్పవన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. కేంద్రబడ్జెట్‌లో సామాన్యులకు నేరుగా ప్రయోజనం కల్పించే చర్యలు పెద్దగా లేవు. గత ఏడాదిలో ఆదాయ పన్ను, జీఎస్టీల్లో భారీ కోతలతో ఉపశమనం కల్పించిన ప్రభుత్వం ఈసారి వాటి జోలికి వెళ్లలేదు. అయితే పలు విభాగాల్లో మినహాయింపు లను ఇవ్వడం ద్వారా పరోక్షంగా సాయం చేసేందుకు ప్రయత్నించినట్లు చెప్పుకుంది. అయితే అది ఏమేర ప్రతిఫలిస్తుందన్నది చూడాలి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో.. మధ్య తరగతి వారు, చిన్న ఇన్వెస్టర్లకు పలు అంశాల్లో మినహాయింపులను ప్రకటించారు. వ్యవసాయం, విద్య, చిన్న పరిశ్రమలు, ఆరోగ్య రంగం, ÷నాన్షియల్ మార్కెట్లు, ఐటీ రంగం, రవాణా మౌలిక వసతులు, పర్యాటకం, క్రీడా రంగాల ద్వారా సామాన్యులకు పరోక్షంగా ప్రయోజనం కల్పించే చర్యలను మంత్రి వెల్లడించారు. పోటీతత్వం పెంచడంతోనే ఆర్థికవృద్ధిని వేగవంతం చేయగలమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఉత్పాదకతను, పోటీతత్వాన్ని పెంచడం ద్వారా నిలకడగల ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, వారి సామర్థ్యాలను మెరుగుపరచడం, ప్రతి కుటుంబం, సమాజం, ప్రాంతం వృద్ధికి వనరులు, అవకాశాలను పొందేలా చూడటం అనే మూడు 'కర్తవ్యాలు'ను ప్రభుత్వం చేపట్టిందని మంత్రి పేర్కొన్నా.. గత 9 ఏళ్లుగా ఇవేమీ కనిపించడం లేదు. ఏటా కొత్తకొత్త ప్రకటనలతో మభ్య పెట్టడం సాధ్యం కాదని పాలకుల తెలుసుకుంటే మంచిది. ఈ కర్తవ్యాలను సక్రమంగా నెరవేర్చడానికి సంస్కరణల ఎక్స్‌ప్రెస్ వేగంగా ముందుకు సాగుతుందని వ్యాఖ్యానించారు. గత 12ఏళ్ళుగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితమే ఈనాటి అనిశ్చిత పరిస్థితుల్లో కూడా నిలకడగల వృద్ధిని, ఆర్థిక సుస్థిరతను సాధించగలిగామని నిర్మలమ్మ చెప్పుకున్నారు. అయితే ఈ లెక్కలు దేనిని బేరీజు వేసుకుని చెప్పారన్నది అర్థం కావడం లేదు. గ్రామాలకు వెళితే ప్రజల జీవన పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుస్తాయి. వారికి ఇంకా ఉచిత బియ్యం అందిస్తున్నామంటే, వారి అర్థిక పరిస్థితిని గమనించవచ్చు. రైతులు ధాన్యం పండిస్తున్నా గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. తిండి గింజలు కొనుక్కోలేక సామాన్యులు విలవిల్లాడుతున్నారు. అయితే కేన్సర్ పేషెంట్లకు ఊరట కలిగించేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. కేన్సర్ చికిత్స కోసం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే అత్యావశ్యక ఔషధాలపై దిగుమతి సుంకాన్ని మినహాయిస్తారు. దీనిలో భాగంగా 17 రకాల ఔషధాలు ధరలు తగ్గుతాయి. అరుదైన వ్యాధుల చికిత్సకు ఉపయోగించే మరో ఏడు కీలక ఔషధాలపై కూడా దిగుమతి సుంకాలు తగ్గుతాయి. కేన్సర్ చికిత్సలో వాడే మందులు, ఇతర ఔషధాలు, ఆహార పదార్థాలు, పరికరాలపై కూడా సుంకాలు తగ్గుతాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఆకళింపు చేసుకోకుండా ఎన్ని బడ్జెట్లు ప్రవేశ పెట్టినా భారత పురోగతి కాగితాలకే పరిమితం అవుతుంది.

## ఫిబ్రవరి 5 న సూర్యాపేటలో దళితుల ఆత్మగౌరవ మహా ప్రదర్శనను విజయవంతం చేయండి

**సూర్యాపేట జిల్లా/ సూర్యాపేట ఫిబ్రవరి 02 (నేషనలిస్ట్ వాయిస్) :**

కర్ల రాజేష్ మృతికి కారకులైన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక సూర్యాపేట జిల్లా కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ జమ్మిగడ్డ సూర్యాపేట నందు విలేకరుల సమావేశం సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజ్ మాదిగ మాట్లాడుతూ మహా జననేత సామాజిక పరివర్తనలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం, సూర్యాపేట జిల్లాలో గత 65 రోజులుగా కోదాడ పట్టణానికి చెందిన కర్ల రాజేష్ లాకప్ డెత్ కు కారకులైన పోలీసులు మరియు అధికారుల పైన చట్టరీత్యా చర్య తీసుకోవాలని కర్ణ రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు మా పోరాటం ఆగదని పోరాటంలో భాగంగా ఫిబ్రవరి 5 న, సూర్యాపేట కొత్త బస్టాండ్ డా.బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి వాణిజ్య భవన్ వరకు కొనసాగించే "దళితుల ఆత్మగౌరవ మహా ప్రదర్శనను" విజయవంతం చేయాలని తెలిపారు. సూర్యాపేట జిల్లాలో నీ 4 నియోజకవర్గాలు , 23 మండలాల నుండి ప్రజలు వేలాదిగా తరలి వచ్చి దళితుల ఆత్మగౌరవ మహాప్రదర్శన ను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ మీరా రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగ, సూర్యాపేట జిల్లా ఇంచార్జి బచ్చుల కూర వెంకటేశ్వర్లు మాదిగ, మీరా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యతాకుల రాజన్న మాదిగ, వీజుఖీ సీనియర్ నాయకులు చిన శ్రీరాములు మాదిగ, సీనియర్ నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ మాదిగ విద్యార్థి సమైక్య జాతీయ కార్యదర్శి డాక్టర్ పల్లెర్ల సుధాకర్ మాదిగ మాదిగ విద్యార్థి సమైక్య రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కొమ్ము శేఖర్ మాదిగ,సోషల్ మీడియ రాష్ట్ర అధ్యక్షులు ప్రత్తిపాటి కోటి మాదిగ ఎం ఇ ఎఫ్ నాయకులు కోడి వెంకటయ్య మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు విజయకుమార్






మాదిగ, మేడి కృష్ణ మాదిగ మిడతనపల్లి సురేష్ మాదిగ గుద్దేటి సురేష్ మాదిగ పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో పాల్గొనండి - CITU

**జోగులాంబ గద్వాల /అలంపూర్ ఫిబ్రవరి 02 (నేషనలిస్ట్ వాయిస్) :**

లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో పాల్గొనండి సీఐటీయూ.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉప్పేర్ నరసింహ, వివి నరసింహ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సోమవారం అలంపూర్ మండల కేంద్రంలో సార్వత్రిక సమ్మె కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని కార్మికులను ఒంటరి వారిని చేసి పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లకు బానిసలుగా మార్చే ఉద్దేశంతో చేసిన చట్టాల సవరణను కార్మిక వర్గం వ్యతిరేకించాలని కోరారు.దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక సమస్యలను పక్కదారి పట్టించడానికి పెట్టుబడిదారుల లాభాలు పెంచడం కోసం కార్మిక చట్టాలను సవరించిందని విమర్శించారు. నాడు విదేశీ బ్రిటిష్ ప్రభుత్వం తో పోరాడి ట్రేడ్ యూనియన్ చట్టాలను సాధించుకుంటే, నేడు స్వదేశీ ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులను హరించడానికి కార్మిక చట్టాలను సవరించారని విమర్శించారు. కార్మిక చట్టాల సవరణ ద్వారా కార్మికులకు చట్టపరంగా సామాజిక భద్రత పరిధి నుండి గెంటి వేయబడతారని, మే డే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాలు కూడా రద్దవుతాయని అన్నారు. కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి ,వారి ప్రజాతంత్ర హక్కులను కాపాడుకోవటానికి జరిగే సమ్మె లో ప్రతి కార్మికుడు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్మికులు లక్ష్మన్న,యోసేపు, రాఘవేంద్ర,ముని స్వామి, వెంకటేష్, లక్ష్మీ దేవమ్మ ,నాగ శేషమ్మ తదితరులు పాల్గొన్నారు. ధన్యవాదాలతో అలంపూర్ జ×ఖ మండల కమిటీ.






## పట్టణాల్లో కాంగ్రెస్‌నే గెలిపించండి

మొదటిపేజీ తరువాయి

పట్టణ ప్రజలకు న్యాయం జరగాలంటే బీఆర్‌ఎస్ అభ్యర్థులను ఓడించి, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ శాఖ బాధ్యతలను నిర్వహిస్తూ, పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు , సంక్షేమ పథకాల అమలుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని వివరించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తామని, మున్సిపాలిటీలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ పార్లమెంట్ సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను సాధించడంలో వారు పూర్తిగా విఫలమయ్యారని శ్రీధర్ బాబు విమర్శించారు. ఇంతమంది ఎంపీలు ఉండి కూడా నిధులు రాకపోవడం బాధాకరమని, ఇది రాష్ట్ర ప్రజలకు జరిగిన అవమానమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందని, పూర్తిగా నిరాశజనకంగా ఉందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర విభజన జరిగి ఇన్నేళ్లవుతున్నా, విభజన చట్టంలోని 42 కీలక అంశాలు నేటికీ పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉండటం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు.

మొదటిపేజీ తరువాయి

## చీరల గురించి కాదు..బడ్జెట్‌పై చర్చించండి

బడ్జెట్లో ఉన్న అంశాలు ఏమిటి అనే విషయాలను తెలుసుకోవడంపై ప్రజలు దృష్టి పెట్టాలని.. తన చీరలపై కాదని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. ఇటువంటి అనవసర విషయాల గురించి ఆలోచించడం వల్ల ముఖ్యమైన విషయాలపై పట్టు కోల్పోతామన్నారు. కాగా ఆదివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ వేళ ఆమె కాంచీపురం చీరలో కన్పించారు. బంగారు, కాఫీ వర్ణం అంచుతో ఉన్న మెజెంటా రంగు చీర, గోల్డెన్ కలర్ బ్లౌజ్, శాలువాతో కన్పించారు. అది తమిళనాడు నేపథ్యం ఉన్న చీర. కొన్ని నెలల్లో ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ.. ఆమె కాంచీపురం చీరను ఎంచుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీనిపై నెట్టింట చర్చ జరుగుతోన్న సమయంలో నిర్మలా సీతారామన్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం

మొదటిపేజీ తరువాయి

## భారత్ సరిహద్దుల్లోకి చైనా చొరబాట్లు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 2(నేషనలిస్ట్ వాయిస్) :**

భారత సరిహద్దుల్లోకి చైనా సైన్యం చొరబడుతోందనే మాటలు తాను చెప్పినవి కావని, స్వయంగా ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణె తన పుస్తకంలో రాసినవేనని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తెలిపారు. వాస్తవాలు బయటకు రాకూడనే ఉద్దేశంతోనే ఆ పుస్తక ప్రచురణను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. జాతీయ భద్రతకు సంబంధించిన విషయాలు చెబుతాననే భయంతోనే లోక్‌సభలో తన ప్రసంగం మొదట్లోనే అడ్డుకున్నారని చెప్పారు. లోక్‌సభ వాయిదా పడిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మాజీ ఆర్మీ చీఫ్ పుస్తకం బయటకు వస్తే మన సైన్యాన్ని ప్రభుత్వ నేతలు ఎలా నిరాశపరుస్తున్నరనేది ప్రజలు తెలుసుకుంటారని చెప్పారు.మాజీ ఆర్మీ చీప్ తన దృష్టికోణాన్ని ఎందుకు చెప్పకూడదు? ఆయన ఏమి చెప్పి ఉంటారని ప్రభుత్వం భయపడుతోంది? అని రాహుల్ ప్రశ్నించారు. 'ప్రధాన మంత్రి గురించి, రాజ్‌నాథ్ సింగ్ గురించి పుస్తకంలో స్పష్టంగా రాశారని నేను చెప్పదలచుకున్నాను.

మొదటిపేజీ తరువాయి

## రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు

ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ.. మనకీ తేడా ఉండదని చంద్రబాబు అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా అడ్డంగా దొరికిపోయింది. రాష్ట్ర ప్రజలంతా ఆ పార్టీని చీదరించుకుంటున్నారు. చేసిన పాపాలను దారిమళ్లించాలనేది వైకాపా కుట్ర. పెట్టుబడులు సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే మన ప్రధాన అజెండా. అది వైకాపా నేతలకు నచ్చడం లేదు. అందుకే అడ్డుకునేందుకు కుట్రలకు పాల్పడుతున్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతాం. తెదేపా కార్యకర్తలు సంయమనం పాటించేలా మంత్రులు, నేతలు బాధ్యత తీసుకోవాలి. కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వైకాపా ట్రాప్‌లో పడొద్దు. అలా జరగకుండా పార్టీ నేతలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇకపోతే రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న తాజా పరిణామాలు, శాంతిభద్రతల అంశం, పాలనలో మార్పులు వంటి విషయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన తాజా ట్వీట్ చర్చకు దారితీసింది. వైసీపీపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్ర పునర్నిర్మాణాన్ని జీర్ణించుకోలేక వైసీపీలో ఫ్రస్టేషన్ పెరిగిందని చంద్రబాబు విమర్శించారు. ÷ాజకీయాలను నేరమయం చేయడమే వైసీపీ సిద్ధాంతమని, వారి పాలనలో చట్టవిరుద్ధ పాలనకు అనేక ఉదాహరణలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. జగన్ హయాంలో చట్టాన్ని పక్కనపెట్టి, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో జరిగిన అనేక అక్రమాలు, చట్టవిరుద్ధ చర్యలే దీనికి నిదర్శనమని ప్రస్తావించారు. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ జగన్ పాలన కొనసాగిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సీఎం చంద్రబాబు తన ట్వీట్‌లో రూల్ ఆఫ్ లా గురించి ప్రధానంగా ప్రస్తావించారు. 2024 తర్వాతే రాష్ట్రంలో నిజమైన చట్టపాలన అమలవుతోందని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి సుప్రీంలో ఎదురుదెబ్బ

### సోషల్ మీడియా పోస్టులపై అప్పీల్ తిరస్కరణ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి2(నేషనలిస్ట్ వాయిస్) :**

కాంగ్రెస్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగలింది. సామాజిక మాధ్యమాల పోస్టులపై రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా కేసులు పెట్టడం ఏ మాత్రం చెల్లదంటూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పీల్‌ను అత్యున్నత ధర్మాసనం తిరస్కరించింది. సోషల్ మీడియా పోస్టులపై అక్రమ కేసులు పెట్టడం ఏమాత్రం చెల్లదని గత ఏడాది సెప్టెంబర్‌లో హైకోర్టు సంచలన తీర్పును ఇచ్చింది. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులతో పాటు చట్టాల స్ఫూర్తితోనే పోలీసులు పని చేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పు అప్రజాస్వామిక పద్ధతులతో సోషల్ మీడియా యాక్టివిస్టులను అణచివేయాలని చూస్తున్న ప్రభుత్వానికి ఒక హెచ్చరికగా మారింది. ఒక ట్వీట్ చేసినందుకు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసినందుకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా పోస్టులు చేసినందుకు కేసులు పెడతామంటే చెల్లదని, కేసులు పెట్టే ప్రతి వ్యక్తి ఏ విధంగా తనకు వ్యక్తిగతంగా నష్టం జరిగిందో చెప్పాల్సిన అవసరం బాధ్యత ఉంటుందని అప్పుడే ఎఫ్ఐఆర్లు నమోదు చేయాలని కఠినమైన ఆదేశాలను మార్గదర్శకాలను జారీ చేసింది.ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా చేసిన పోస్టుల వలన మనోభావాలు దెబ్బతిన్నాయి, సామాజిక సమతుల్యత దెబ్బతింటుంది అంటూ అసత్యపు పునాదుల పైన ఆక్రమ కేసులు ఇప్పటిదాకా పెట్టిన ప్రభుత్వానికి ఈ తీర్పు ఒక గట్టి ఎదురు దెబ్బ అని చెప్పవచ్చు. హైకోర్టు తన తీర్పులో ఇచ్చిన మార్గదర్శకాలు చాలా స్పష్టంగా ఉన్నాయి.

# సుమా రెసిడెన్సీ నూతన పాలకవర్గానికి తుంగతుర్తి రవి ఘన సన్మానం





**హైదరాబాద్ / బోడుప్పల్ ఫిబ్రవరి 02 (నేషనలిస్ట్ వాయిస్) :**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్, 9వ డివిజన్ మేడిపల్లిలోని సుమా రెసిడెన్సీ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన పాలకవర్గ సభ్యులను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు ఎం. శరత్ బాబు, ప్రధాన కార్యదర్శి ఎం. కిషోర్ గౌడ్, ఉపాధ్యక్షులు కె. చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శులు డి. అక్షిత్ యాదవ్, ఎం. చంద్రకాంత్, కోశాధికారి టి. మురళి, గౌరవ ముఖ్య సలహాదారు ఎస్. శ్యామ్ రావు, సలహాదారులు ఎం. సుభాష్, జంగారెడ్డిలను కె. గణేష్, ఎం. రవికాంత్, సారం బాబు, వి. లక్ష్మణ్ రావు, ఎస్. ప్రశాంత్, వైస్ కెప్టెన్ వెంకట్ వర్మ, జె. సత్యనారాయణ, ఎం. విష్ణు వర్ధన్ రావు, టి. ఏ బి విశాల్ రెడ్డి, ఎం. నవాజ్, లక్ష్మీనారాయణ లనుఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం నూతన కమిటీ సభ్యులు కలిసికట్టుగా పనిచేయాలని, నివాసితుల సమస్యల పరిష్కారంలో తమ వంతు పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన ప్రతి సభ్యునికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ మజర్, మనిరాం నాయక్, నాగ రాజు,వెంకటేష్ గౌడ్ (చింటూ) మరియు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన అసోసియేషన్ సభ్యులను సన్మానించిన.. తుంగతుర్తి రవి

**గ్రేటర్ హైదరాబాద్ /బోడుప్పల్ ఫిబ్రవరి 02 (నేషనలిస్ట్ వాయిస్) :**

మున్సిపల్ కార్పొరేట్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని 9 వ డివిజన్ మేడిపల్లి ధరణి కాలనీ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికలలో కాలనీ అధ్యక్షులుగా చింతం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా బీమిడి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా గూగులోతు చంద్రశేఖర్ లు గెలుపొందారు. ఈ సందర్భంగా విజేతలు.. కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి అసోసియేషన్ సభ్యులను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేసి కాలనీ అభివృద్ధి కోసం తనవంతు సహాయంగా వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎలాంటి సమస్యలు ఉన్న వాటి పరిష్కార దిశగా సంబంధిత అధికారుల దృష్టి కి తీసుకువెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో శ్రీలత భద్రు నాయక్, మనిరాం నాయక్, మహ్మద్ మజర్, నాగరాజు, కాలనీ మాజీ అధ్యక్షులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.





# అంజమ్మ మరణం కుటుంబానికి తీరనిలోటు

**యాదాద్రి భువనగిరి /వలిగొండ ఫిబ్రవరి 02 ( నేషనలిస్ట్ వాయిస్) :**

దంతూరి అంజమ్మకు ఘన నివాళి లు అర్పించిన రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్, ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి. వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెం గ్రామంలో రామన్నపేట సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య గారి తల్లి దంతూరి అంజమ్మ దశదినకర్మకు హాజరై రామన్నపేట బార్ ఆసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్,ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి నివాళులర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అంజమ్మ గారి మృతి కుటుంబానికి తీరని లోటుని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు యాపాల కృష్ణారెడ్డి, ఏజీపీ సుక్కశ్రవణ్ కుమార్, కెమెరామదాసు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు యాదాసు యాదయ్య, పాల్వంచ జగతయ్య కొండూరు బాలరాజు కూనూరు శ్రీనివాస్ అంజమ్మ కుమారులు దంతూరి సత్తయ్య, దంతూరి రాములు, దంతూరి లక్ష్మయ్య, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఎన్నికల విధులు అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యదాద్రి భువనగిరి / భువనగిరి ఫిబ్రవరి 02 (నేషనలిస్ట్ వాయిస్) :**



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులు అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం యాదాద్రి 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆలేరు, యాదగిరిగుట్ట, భువనగిరి మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రక్రియ పనులను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణలో నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని,ఇప్పటి వరకు వార్డుల వారీగా ఒక్కొక వార్డులో ఎన్ని నామినేషన్లు దాఖలు అయ్యాయని అడిగి తెలుసుకున్నారు. అందులో ఎంతమంది అభ్యర్థులు నామినేషన్లు విత్ డ్రా చేసుకున్నారని అడిగి తెలుసుకున్నారు. విత్ డ్రా ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇప్పటి వరకు ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థుల పార్టీలకు సంబంధించి ఫార్మ్- ఏ, ఫారం- బి సమర్పించారా అని ఆరా తీశారు. ఎన్నికల సంఘం ఆదేశాలను తూచా తప్పక పాటిస్తూ పోటీలో ఉన్న అభ్యర్థులకు ఆల్ఫాబెటికల్ ఆర్డర్ ప్రకారం ఎన్నికల కమిషన్ ఇచ్చిన గుర్తులు కేటాయించాలన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రకియ నిష్పక్షపాతంగా , పారదర్శకత అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోతారం నారాయణపుర్ గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న తోటకూర అజయ్ యాదవ్

**మేడ్చల్ మల్కాజ్గిరి/ మేడ్చల్ ఫిబ్రవరి 02 (నేషనలిస్ట్ వాయిస్) :**

మేడ్చల్ నియోజకవర్గం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా ఈరోజు పోతారం నారాయణపుర్ గ్రామంలో 2వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రత్నాల మహేష్ శ్రావణి గారి మద్దతుగా నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా తోటకూర అజయ్ యాదవ్ స్థానిక ప్రజలతో మాట్లాడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# అంబేద్కర్ తండ్రికి ఘన నివాళులు

**కొమురంభీం ఆసిఫాబాద్/వాంకిడి/ఫిబ్రవరి 2 (నేషనలిస్ట్ వాయిస్):**

అంబేద్కర్ తండ్రి,సుబేదార్ రాంజీ సత్పాల్ 113వ వర్ధంతిని సోమవారం జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం నాయకులు రాంజీ సత్పాల్ జీవిత చరిత్ర పై మాట్లాడారు.రాంజీ సత్పాల్ బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో సుబేదార్,అప్పటికే ఆయన ఆంగ్ల భాషలో నిష్ణాతులు,బ్రిటిష్ ఆర్మీకి ఉపాధ్యాయులుగా కూడా పని చేయడం వల్ల అంబేద్కర్ ను ఉన్నత చదువులు చదివించడానికి ఎన్ని కష్టాలు ఎదురైనా వెనుకంజ వేయలేదని, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు.ఆయన చలువతోనే అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి,ఉపాధ్యక్షులు దుర్గం సునీల్ కుమార్,ప్రధాన కార్యదర్శి విజయ్,ఉప్రే,కార్యదర్శి రోషన్ ఉప్రే,యాదవ సంఘం నాయకుడు,మాజీ ఎంపీటీసీ దేవినేని గొల్లా,అంబేద్కర్ సంఘం నాయకులు రాజేంద్ర ప్రసాద్, విఠల్, రమేష్ మనోజ్ వెంకటి తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించిన సిరాజ్

**జోగులాంబ గద్వాల జిల్లా/ఫిబ్రవరి 2(నేషనలిస్ట్ వాయిస్):**

డీసీసీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ సిరాజ్,ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు అలంపూర్ నియోజకవర్గం, మానవపాడు మండల పరిధిలోని కొర్విపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసి లబ్ధిదారులు ఇళ్లు కట్టుకునే స్థలంలో ముగ్గు పోసి ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మహమ్మద్ సిరాజ్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కలను ప్రభుత్వం నెరవేరుస్తుందనీ,ఒక్కో ఇంటికి ఐదు లక్షల చొప్పున నాలుగు విడతలలో నేరుగా లబ్ధిదారుల ఖాతలలో జమ చేయనున్నట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతం,గా అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు.అనంతరం రామకృష్ణారెడ్డి ఇంటికి వెళ్లి ఆత్మీయంగా పలకరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో రుక్మత్ దౌల,కె.కె మధు,డాక్టర్ ఖాజా హుసేన్,నాగిరెడ్డి,విజయ్ రెడ్డి,రషీద్,కరెన్నా,పెద్దవలి, ముగెన్న,గోవిందు,షేక్,రవి, నాగరాజు,భీమన్న,రఫీ,సోమేష్ పంచాయతీ కార్యదర్శి రాధిక. తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న సుధాకర్ నాయక్ ను అభినందించిన పడాల శ్రీనివాస్

**యాదాద్రి భువనగిరి / తుర్కపల్లి ఫిబ్రవరి 02 (నేషనలిస్ట్ వాయిస్) :**

బంగారు నగలు పోగొట్టుకున్న బాధితులకు 10 లక్షల విలువ గల బంగారు ఆబరునాలను తిరిగి వారికి అప్పగించిన సుధాకర్ నాయక్ ను తుర్కపల్లి మండల కేంద్రంలో అడ్వకేట్ పడాల శ్రీనివాస్, పలువురు అభినందించారు. జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలానికి చెందిన వ్యక్తులు సముద్రాల వెంకటయ్య మరియు వారి కుటుంబ సభ్యులు తన కారులో ప్రయాణించి స్టేషన్ ఘనపూర్ వద్ద దిగి వెళ్లారని, కారులో 5 తులాల బంగారు ఆభరణాలు, వెండి 70 తులాలు సుమారు 10 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. వెంటనే గుర్తించిన సుధాకర నాయక్ వారి వద్దకు వెళ్లి అట్టి బంగారు వస్తువులు తిరిగి ఇచ్చి తన మానవత్వాన్ని చాటుకున్నాడని, పది మందికి ఆదర్శంగా నిలిచిన సుధాకర్ నాయక్ ను తుర్కపల్లి మండల కేంద్రంలో పలువురితో కలిసి అభినందిచామని తెలిపారు. పెండెం గణేష్,పలుగుల శ్రీనివాస్, ఇమ్మడి శివ, సాయి,శ్రీశైలం, కొండల్,పులిగిళ్ళ స్వామి, నర్సింహ నాయక్, తదితరులు సుధాకర్ ను అభినందించారు.



# కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి అన్యాయం

## - కేంద్ర ప్రభుత్వం పేదలకు విద్యను దూరం చేసే కుట్ర

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 02 నేషనలిస్ట్ వాయిస్**

ఏఐఎస్ఎఫ్ తెలకపల్లి మండల నూతన సమితి ఎన్నిక తెలకపల్లి సిఎల్ఆర్ డిగ్రీ కళాశాలలో సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూలు జిల్లా కార్యదర్శి బలుమల ప్రేమ్ కుమార్ . మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ యందు ప్రవేశపెట్టిన2026-2027 వార్షిక బడ్జెట్ లో విద్యా రంగానికి అన్యాయం చేస్తున్నది. 12 ఏళ్ల మోడీపాలనలో విద్యా రంగానికి కేటాయింపులు తగినమొత్తంలో జరగటంలేదు. ఈ సంవత్సరం 53.5 లక్షల కోట్ల మొత్తం బడ్జెట్లో విద్యకు కేటాయించిన నిధులు కేవలం 1,39,289 కోట్లు. ఇది మొత్తం బడ్జెట్లో 2.6 శాతం మాత్రమే! ఈ నిధులు పెరిగినట్లు కనిపించినప్పటికీ మొత్తం బడ్జెట్ లో శాతంలో పెరుగుదల లేదు. కేంద్ర బడ్జెట్ లో కనీసం 10%, జిడిపిలో 6శాతం నిధులు కేటాయించాలని అనేక సంవత్సరాలుగా విద్యావేత్తలు, మేధావులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నా కూడా ప్రభుత్వం కనీసం పట్టించుకునే పరిస్థితి లేదు.తెలంగాణ విభజన హామీ చట్టంలో ఉన్న విద్యాసంస్థలను కేటాయించకుండా, రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కేటాయించకుండా అడుగడుగునా మొండి వైఖరిని ప్రదర్శిస్తుంది. 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్న కూడా తెలంగాణకి రావలసిన నిధులు, హక్కుల గురుంచి నోరుమెదపలేని పరిస్థితి నెలకొన్నది. రాజకీయ ప్రసంగాలు చేయడంలో ముందు వరుసలో ఉండే బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా చేతులు కట్టుకొని ఉంటూ.. తెలంగాణలో ఉన్న విద్యార్థులను, ప్రజలను మోసం చేస్తున్నారు.గత సంవత్సరం బడ్జెట్ 48,21,000,ల కోట్లు కాగా విద్యకు కేటాయించింది 1,28,628 కోట్లు, మొత్తం బడ్జెట్ లో 2.6 శాతం మాత్రమే. బడ్జెట్ కేటాయింపులు లేకుండా బడ్జెట్ ప్రసంగాలు ఎన్ని చేసినా క్షేత్రస్థాయిలో పేద, మధ్యతరగతి



ప్రజలకు విద్య అందని ద్రాక్షగా మిగులుతుంది. అని బలుమల ప్రేమ్ కుమార్ తెలియజేసారు.

ఏఐఎస్ఎఫ్ తెలకపల్లి మండలం నూతన సమితి ఎన్నిక అధ్యక్షులుగా భాస్కర్, కార్యదర్శులుగా భవాని, ఉపాధ్యక్షులు స్రవంతి, సహాయ కార్యదర్శిలుగా సరస్వతి, కోశాధికారిగా శిరీష ఎన్నుకోవడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఏఐవైఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దేశమని అంజనేయులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ, రాహుల్, రవి, మల్లికార్జున్, లక్ష్మి, మరియు తదిత్తులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**వెల్గటూర్ ఫిబ్రవరి 02 (నేషనలిస్ట్ వాయిస్)**

అనారోగ్యం తో బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్స పొందిన వెల్గటూర్ మండలం లోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన బిళ్ళకూరి తిరుమల సత్తయ్యకి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు కాంగ్రెస్ మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి ఆదేశాలు మేరకు ముఖ్యమంత్రి సహాయానిధి ద్వారా మంజూరైనా చెక్కును వారికి అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ బిళ్ళకూరి తిరుపతి,ఉప సర్పంచ్ అల్లం శ్రీనివాస్, వార్డు సభ్యులు జగదీష్, వేణు,సురేష్ మరియు బుచ్చయ్య,రవి,స్వామి గ్రామస్తులు పాల్గొన్నారు.



# పట్టణం లోని వృద్ధాశ్రమం మరియు బాలసదనం లను తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 02 నేషనలిస్ట్ వాయిస్**

నారాయణపేట పట్టణంలోని బారం బావి దగ్గర ఉన్న వృద్ధాశ్రమం మరియు బాలసదనం లను నారాయణపేట జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి కం సీనియర్ సివిల్ జడ్జి వింధ్యా నాయక్ గారు అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ అనాథ పిల్లలని, వృద్ధులని సొంత పిల్లల మాదిరిగా చూసుకోవాలని తెలిపారు. హాజరు పట్టికను పరిశీలించి, అందరూ ఉన్నారా, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని. ఆశ్రమ నిర్వాహకులకు న్యాయమూర్తి ఆదేశించారు. తదుపరి వృద్ధుల, బాలల ఆశ్రమాలలో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ వృద్ధులకి మరియు పిల్లలకు ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా సంబంధిత అధికారికి వెంటనే తెలియజేయాలని తదుపరి సిబ్బంది వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. రోజు ఆహార దిన పట్టికను అడిగి వసతులను, దిన వస్తువులను ఆహార ధాన్యాల నాణ్యత మరియు త్రాగు నీరు, పరిశుభ్రత, రిజిస్టర్లను, సీసీటీవీ ఫుటేజ్ లను, మూవ్మెంట్ రిజిస్టర్స్, ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం అడ్మిషన్స్ తీసుకుంటున్నారా, ఆఫీసర్ ఆర్డర్ ప్రకారము సంబంధించిన వాళ్ళకు అప్పచెపుతున్నారా లేదా తగిన రిజిస్టర్లు పరిశీలించారు. వచ్చిన సరుకులు, రైస్ క్వాంటిటీ రిజిస్టర్ లో వ్రాస్తున్నారా, డైలీ డైరీ, రిజిస్టటర్స్, గవర్నమెంట్ వాళ్ళు ఇచ్చిన మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా, ప్రతి రోజు రోజు కూరగాయలు ఫ్రెష్ గా కొనుగోలు చేయమని సిబ్బందికి ఆదేశించారు. టాబ్లెట్స్, సిరాఫ్ లు ఎక్సపైరీ డేట్ లను చెక్ చేశారు. మౌలిక వసతులైన బెడ్ షీట్స్, రూమ్స్, బాత్రూమ్, వాష్రూమ్స్ ఎప్పటికప్పుడు క్లీన్ గా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. లైట్స్ మరియు ఫాన్స్ వర్కింగ్ లో ఉన్నాయ చూసారు, ఏలాంటి వస్తువులు తీసుకున్న తగిన బిల్లులు తీసుకొని రిజిస్టర్ లో ఎంటర్ చేయాలన్నారు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా బాత్రూమ్స్, బెడ్ రూమ్స్ క్లీన్గా ఉంచాలన్నారు. పిల్లలకు మరియు వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. సొంత బంధువులు గాని మిగతా ఇంకెవరైనా ఉన్నారా అలాగే పిల్లలు మరియు వృద్ధుల అవసరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడుతూ చలికాలం గనుక సీజనల్ వ్యాధులు రాకుండా పిల్లలని, వృద్ధులని జాగ్రత్తగా చూసుకోవాలనీ అలాగే 24 గంటలూ అందుబాటులో ఉండి వాళ్లకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సిబ్బందినీ ఆదేశించారు.





# పదవ తరగతిలో మండల జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు మనీ ప్రైస్

## - డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రావణ్, యూనిట్ మేనేజర్ రాజా గౌడ్

**నేషనలిస్ట్ వాయిస్/చిన్నశంకరంపేట ఫిబ్రవరి 2**

మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం సూరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని సుచిత్ర బ్రాంచ్ ఆధ్వర్యంలో ,సూరారం జిల్లా పరిషత్ పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు. పదవ తరగతి లో జిల్లాస్థాయి, మండల స్థాయిలో, ప్రతాపంగా నిలిచిన విద్యార్థులకు శ్రీరామ ఫైనాన్స్ కంపెనీ యజమాని తరుపున రాష్ట్రస్థాయిలో 5 లక్ష రూపాయలు, రెండో స్థాయిలో 3 లక్షల రూపాయలు మనీ ప్రైస్ ఇస్తామని విద్యార్థులకు భరోసా కల్పించారు. కంపెనీ వారు విద్యార్థులకు మనీ ప్రైస్ తోపాటు నగదు రూపాయలు విద్యార్థులకు అందించడం ఎంతో సంతోషకరమని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సాయిరెడ్డి, అన్నారు. కచ్చితంగా మా పాఠశాల నుండి మండల స్థాయిలో ఉత్తమ విద్యార్థులు ఎంపిక అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.



# భూముల రి సర్వే పై నెడు అవగాహన కార్యక్రమం

## అంబటిపల్లి సర్పంచ్ జంబుల శ్రీవాణి-హనుమంత్ రెడ్డి

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 02 నేషనలిస్ట్ వాయిస్**

నెడు అంబటిపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో జరగబోయే భూముల రీ సర్వే అవగాహన సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా.స్థానిక శాసనసభ్యులు డాక్టర్ శ్రీ చిక్కుడు వంశీకృష్ణ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ .జాయింట్ కలెక్టర్ శ్రీ అమరేందర్ .జిల్లా సర్వేయర్ . లింగాల మండల తహసిల్దార్ వెంకటేష్ మరియు మిగతా సర్వేయార్ లు అందరూ 03-02-2026 ఉదయం 10 గంటలకు గ్రామ పంచాయతీ ఆవరణలో భూముల రీ సర్వే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు... కావున గ్రామ రైతులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తమ తమ సందేహాలను వివృతి చేసుకోగలరని, అలాగే కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా అంబటిపల్లి సర్పంచ్ జంబుల శ్రీవాణి-హనుమంత్ రెడ్డి తెలిపారు.

# చెన్నంపల్లి లో తపాల శాఖలో ఉన్న స్కీమ్ ల గురించి ప్రజలకు అవగాహన

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 2నేషనలిస్ట్ వాయిస్**

లింగాల మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో తపాల శాఖలో ఉన్న స్కీమ్ ల గురించి ప్రజలకు వివరించడం జరిగింది . ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా తపాల శాఖలో అకౌంట్ కూడా తీసుకోవచ్చని. అన్ని బ్యాంకు తో పాటు ఈ తపాల శాఖ కూడా అన్ని రకాల ఇన్సూరెన్స్ లు కూడా ఉన్నాయని. ప్రతి ఒక్కరు కూడా ఇన్సూరెన్స్ చేయించుకొని. ప్రమాద బీమా సౌకర్యం పొందగల సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత చిరంజీవి బిపిఎం బాలాజీ మనిషా పాల్గొనడం జరిగింది.



# టీ స్టాల్ & టిఫిన్స్ ప్రారంభం

**నేషనలిస్ట్ వాయిస్/చిన్నశంకరంపేట ఫిబ్రవరి 2**

చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామంలోని సూరారం- చిన్న శంకరంపేట రోడ్డు నిమ్మతోట వద్ద సూరారం గ్రామానికి చెందిన,తలారి శ్రీకాంత్ దంపతులు,కిరాణా షాప్ ఏర్పాటు చేసుకోగా స్థానిక సర్పంచ్ చిలుక నాగరాజు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులైన వీరు ఉపాధి కింద టీ స్టాల్ ను టిఫిన్స్,ఏర్పాటు చేసుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. యువత ఉద్యోగాలపై కాకుండా ఉపాధి అవకాశాలను ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలుక నాగరాజు, మరియు ఉపసర్పంచ్ రావణ బోయిన మల్లేశం, రఫీ , శ్రీ నిత్య ఫీడ్ సూపర్వైజర్ భాస్కర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# సామూహిక సీమంతాల కార్యక్రమం సర్పంచ్ శ్రీ కాసు శ్రీనివాస్ రెడ్డి

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 2నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం లింగరావు పల్లి రామకృష్ణాపురం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ శ్రీ కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సామూహిక సీమంతాల కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది....లింగరావు పల్లి రామకృష్ణాపురం గ్రామంలో ఉన్న గర్భిణీ స్త్రీలకు పసుపు కుంకుమ తో చీర సారేల తో పూలు పండ్లతోఘనంగా సర్పంచ్ శ్రీ కాసు శ్రీనివాస్ రెడ్డి గారి సతీమణి శ్రీ కాసు లక్ష్మమ్మ చేతుల మీదగా వడినిపండం జరిగింది .. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ కాసు శ్రీనివాస్ రెడ్డి సతీమణి శ్రీ కాసు లక్ష్మమ్మ వార్డు సభ్యురాలు రాజమోని భాగ్య కుంబర్తి రమ్య మల్లెమొగ్గల శ్రీజ అంగన్వాడి సూపర్ వైజర్ బలమని టీచర్స్ సుశీల భారతి రత్నమ్మ స్కూల్ టీచర్స్ ప్రసన్న సాత్విక ఆశావర్కర్ పద్మ మల్లమ్మ మరియూ గ్రామ సిబ్బంది గ్రామ ఆడపడుచులు ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.



# లింగాల గ్రామపంచాయతీ కార్యదర్శిగా మల్లేష్ బాధ్యతలు స్వీకరణ

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 02 నేషనలిస్ట్ వాయిస్**

లింగాల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శిగా మల్లేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇతను గతంలో కోడేరు మండలం జనుంపల్లి లో విధులు నిర్వహించారు. అక్కడ నుండి ఇక్కడికి ఇటీవల బదిలీపై వచ్చారు. సోమవారం గ్రామపంచాయతీ లో బాధ్యతలు కార్యదర్శిగా స్వీకరించారు.



# పేదలకు సేవ చేయడమే లక్ష్యం కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

## మృతుడు కొర్ర గుండియా కుటుంబానికి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తరపున 5000/-ఆర్థిక సహాయం

**కల్వకుర్తి ఫిబ్రవరి 02నేషనలిస్ట్ వాయిస్**

కడ్తాల్ మండల కేంద్రంలోని హనుమాస్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో జంబల్ల బావి తండా కు చెందిన కొర్రగుండియా రాత్రి మరణించడం జరిగింది. ఈ విషయం హనుమాస్ పల్లి సర్పంచ్ శీను నాయక్ ద్వారా తెలుసుకున్న రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ కొర్ర గుండియా మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి అండగా నిలిచి అధైర్య పడవద్దని ధైర్యం చెప్పి ఏలాంటి అవసరం ఉన్న రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని తన ట్రస్ట్ ద్వారా తక్షణ సాయంగా 5000/వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.అలాగే హనుమాస్ పల్లి సర్పంచ్ శీను నాయక్ తమ వంతు సహాయంగా 2000/-వేల రూపాయలు మృతుని కుటుంబానికి ఇవ్వడం జరిగింది.ఆయన మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు కడ్తాల్ జెడ్పిటిసి దశరథ్ నాయక్ అండగా ఉండి ఆర్థిక సాయం చేయడం ఎంతో గొప్ప విషయమని ఆయనకు మృతుని కుటుంబ సభ్యుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సేవ్య నాయక్ ప్రియా రమేష్ ఉప సర్పంచ్ మహేష్ యాదవ్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ వార్డ్ సభ్యులు దేవుల నాయక్ ప్రశాంత్ జగన్ గౌడ్ రేణుక శివ శాంతి కృష్ణ మల్లేష్ నాయకులు కుమార్ గౌడ్ పాండు రమేష్ ప్రేమ్ రామకృష్ణ సక్రు శివ శీను జగన్ చందు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జీతాలు చెల్లించాలని పంచాయతీ కార్యాలయం ముందు కార్మికుల నిరసన

## - మద్దతు తెలిపిన సిపిఐ నాయకులు

(నేషనలిస్ట్ వాయిస్ ), పిబ్రవరి 02, పినపాక ప్రతినిధి.

మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు సోమవారం ఉదయం పంచాయతీ కార్యాలయం గేటు ముందు కూర్చొని తమ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు..కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి, మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు ,మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్ రైతు సంఘం జిల్లా నాయకులు మంగి వీరయ్య వార్డు మెంబర్లు వెంకటేశ్వర్లు వేరుపుల నరేష్ తదితరులు హాజరై పంచాయతీ కార్మికులకు తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు జంగశీ మోహన్ రావు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ లు మండల కార్యదర్శి జక్కుల రాజబాబు లు మాట్లాడుతూ.... మణుగూరు మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయినటువంటి సమితి సింగారం పంచాయతీలో 33 మంది కార్మికులు పనిచేస్తున్నారని, వీరిలో కొంతమందికి 11 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, మిగిలిన వారికి మూడు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని, అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి వీరికి జీతాలు ఇవ్వకపోవడం వల్ల ఇల్లు గడిపే పరిస్థితి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని కనీసం పిల్లల చదువులు, కూడా చదివించుకోలేక నానా అవస్థలు పడుతున్నారని, ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా ఎవరు పట్టించుకోవడంలేదని 11 నెలలుగా పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు రావడంలేదని మా జీతాలు మాకు ఇప్పించండి అని అధికారులకు వేడుకుంటే. చేస్తే చేయండి లేకపోతే మానుకోండి అనే విధంగా వారు మాట్లాడుతున్నారని, అధికారులు ఈ విధంగా పనిచేయించుకొని జీతం అడిగితే ఇష్టానుసారంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా వారు సమస్యలు జీతాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వ అధికారులు పట్టించుకోవాలని వారి డిమాండ్ చేశారు. వారికి రావాల్సినటువంటి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.



మేజర్ పంచాయతీ మణుగూరులో అందరూ ఇంటి పనులు చెల్లిస్తున్నారని పనిచేసే పారిశుధ్య శుభ్రం చేసే కార్మికులు ,మంచినీరు అందించే కార్మికులు, వీధి లైట్లేసే కార్మికులకు కనీసం జీతభత్యాలు ఇవ్వకపోతే వారు ఎలా బతుకుతారని వారు ప్రశ్నించారు. రెక్కాడితే గాని డొక్కాడని పేద కార్మికులు గొంతెమ్మ కోరికలు అడగడం లేదని, వారు పని చేస్తున్న శ్రమకు తగ్గ ఫలితం వేతనం ఇవ్వాలని, వారి న్యాయమేనా కోరికలు తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, వారిని చిన్నచూపు చూడడం తగదన్నారు. కార్మికులను పని చేయిస్తున్న ప్రభుత్వం, అధికారులు ,మరి వారు మంచి కూడా చూడాల్సిన బాధ్యత లేదా అని వారన్నారు. పంచాయతీ కార్మికులు చేస్తున్న ఆందోళనకు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని భవిష్యత్తులో వీరి జీతాలు వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో వారికి మద్దతుగా నిలుస్తామన్నారు...ఈకార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# హరితహారం మొక్కలకు రక్షణ కవచాలు

## ఆవుసలికుంట గ్రామంలో ఉపాధి పనులు ప్రారంభం

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 02 నేషనలిస్ట్ వాయిస్

లింగాల మండల పరిధిలోని ఆవుసలికుంట గ్రామంలో ఉపాధి పనులు ప్రారంభం అయ్యాయి. సోమవారం గ్రామము నుండి లింగాల రహదారి ఇరువైపులా ఉన్నటువంటి హరితహారం మొక్కలకు రక్షణ కవచాలు ఏర్పాటు చేశారు. హరితహారం మొక్కలు పశు వులు మేకలు చెట్లకు తుంచి వేయకుండా రక్షణగా ఉండాలని చెట్లను పెంచితే మంచి వాతావరణం చల్లటి గాలి నీడ ఉంటుందని కోరారు. ప్రతి ఒక్కరు కూడా హరితహారం మొక్కలు పెరిగే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ టు మల్లేష్ తో పాటు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## రాచాలపల్లి సర్పంచ్ మహేష్

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 02 నేషనలిస్ట్ వాయిస్

ఊర్కొండ: మండలపరిదిలోని రాచాలపల్లి గ్రామంలో సర్పంచ్ మాడుగుల మహేష్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులను సోమవారం ప్రారంభించారు. సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ దినసరి కూలి 307 రూపాయలు రావాలంటే ఫీల్డ్ అసిస్టెంట్ ఇచ్చిన కొలతలను పూర్తిచేయాలని కూలీలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ రెడ్డి, మధు రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ బాలరాజు, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు



# తెరాస పార్టీ వాళ్ళు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం సిగ్గు చేటు ఆత్మ విమర్శ చేసుకోవాలని

## కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేఖ్ ఫెరోజ్ పాషా అన్నారు

నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2

ఈ సందర్భంగా బావుసాయిపేట గ్రామంలో పాత్రికేయులతో మాట్లాడుతూ... గత పది సంవత్సరాల తెరాస పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి ఇస్తరాకుల అన్నం పెట్టి కుక్కలు చింపిన ఇస్తరాకుల చేసి రాష్ట్ర మొత్తం నాశనం చేశారు. దాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలోచించి ప్రజలకు ఏదైతే అవసరమో అది చేస్తూ ముందడుగు వేస్తూ వెళు తుంటే తెరాస వాళ్ళు సీఎం దిష్టి బొమ్మ దహనం చేయడం సిగ్గు చేటని అన్నారు, సిట్ కు హాజరువకుండా కోర్టు కు రమంటే దిష్టి బొమ్మలు దగ్ధం చేయడం సిగ్గులేకుండా తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఆడుతున్న డ్రామ అయినాచట్టానికి ఎవరు చుట్టం కాదు ఆరోపణలు చేసినప్పుడు సమాధానం చెప్పాలి అంతేకానీ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తే ప్రజల్లో మెప్పు పొంది మళ్ళీ అధికారం లోకి వస్తామని వారు పగటి కళలు కంటున్నారు.అధికారం లోకి రారు ప్రజలు అన్ని గమనిస్తున్నారు ఇంకా వాళ్ళు కెసిఆర్ ను జాతి పిత అనుకుంటే వారి పొరపాటే జార్ఖండ్ రాష్ట్రాన్ని తీసుకొచ్చింది మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ వారు కూడ ప్రభుత్వం వచ్చిన తరువాత అనేక ఆరోపణలు ఎదుర్కొన్నాడు అలాగనిచట్టం ముందు ఎవరు చుట్టం కాదు అని సమానంగా ఉండాలని వారు కూడ హాజరై జైలు జీవితం గడిపినారు. తెరాస వాళ్ళు అలోచించాలని కోరారు ఆత్మ విమర్శ చేసుకోవాలి వాళ్ళ విజ్ఞత కే వదిలి పెడుతున్నాం రెచ్చ గొట్టగానే రెచ్చిపోయి ఇష్టం వచ్చి నట్లు చేస్తామంటే కుదరదు వాళ్ళ పార్టీ ఆదేశించిందని గ్రామ గ్రామ న సీఎం దిష్టి బొమ్మ దగ్ధం చేయడం సిగ్గు చేటు అన్నారు. తెరాస వాళ్ళది కొంచం కూడ ఆలోచన లేకుండా చేస్తున్నారు. తెరాస ను బారాసా అని చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి నాడు తెరాస వాళు ్ళ ఈరోజు మాట్లాడుతున్నారు తక్షణమే వారు కాంగ్రెస్ పార్టీ కి క్షేమపణలు చెప్పాలని కోరారు ఈ కార్యక్రమం లో కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేఖ్ ఫెరోజ్ పాషా మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పూరి లో జరిగిబోయే బి ఎం ఎస్ జాతీయ మహా సభలను విజవంతం చేయండి

## బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్

కరీంనగర్నేషనలిస్ట్ వాయిస్

ఒడిస్సా రాష్ట్రం పూరి లో ఈనెల 6 నుండి 8 వరకు జరగబోయే బి ఎం ఎస్ జాతీయ మహా సభలను విజవంతం చేయాలని బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ పిలుపునిచ్చారు.కరీంనగర్ లో బి ఎం ఎస్ ఆర్ ఏ కార్యాలయం లో సోమవారం రోజున బి ఎం.ఎస్ నేతల ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథి గా హాజరైన పప్పుల సురేష్ మాట్లాడుతూ భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ మహా సభలను విజవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. దేశ నలు మూలల నుండి 2500 మంది ప్రతినిధులు , వివిధ దేశాల నుండి విదేశీ ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు.. బిఎంఎస్ ప్రపంచం లో అతి పెద్ద స్వతంత్ర కార్మిక సంఘం కాబట్టి కార్మికుల శ్రేయస్సు కోసం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కార్మికుల సంస్కరణల గురించి పలు చర్చలు జరిపి తీర్మాణాలు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, నాయకులు ఆముదుర్తి రవి, శ్రీనివాస్, రంజిత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం భారతీయ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెసెంటేటివ్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా బొప్పరాతి రవితేజ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ మెడికల్ రిప్రెసెంటేటివ్స్ సమస్యల సాధన కోసం కృషి చేస్తానన్నారు. నా ఎన్నిక కు సహకరించిన బి ఎం ఎస్ నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.




# షిర్డీ సాయిబాబా 13వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

(నేషనలిస్ట్ వాయిస్ ) పిబ్రవరి 02,పినపాక ప్రతినిధి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం బయ్యారం గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం 13వ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన భక్తి కార్యక్రమాల్లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా పాల్గొని భక్తులకు అన్నదానం చేసి సేవాభావాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో బయ్యారం సర్పంచ్ వాగబోయిన చందర్ రావు, ఉప సర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి , సీతంపేట సర్పంచ్ పోతినేని శివశంకర్ , భూపాలపట్నం సర్పంచ్ స్వప్న , బండారి సాంబశివరావు , అరె నవీన్ కుమార్ , కంది సుబ్బారెడ్డి , గంగిరెడ్డి వెంకట్ రెడ్డి , గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , గంగిరెడ్డి సంజీవరెడ్డి , ఉడుముల లక్ష్మా రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గుర్రాల స్వప్న శ్రీనివాస్ ఇంటింటా ప్రచారం!!

## - కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించండి

సుల్తానాబాద్, ఫిబ్రవరి-02 నేషనలిస్ట్ వాయిస్

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పద్నాలుగవ వార్డు నుండి బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గుర్రాల స్వప్న శ్రీనివాస్ మంగళవారం వార్డులో ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా తిరిగి ఓటర్లను అభ్యర్థించారు. గతంలో తాము కౌన్సిలర్ గా ఈ వార్డు ప్రజలకు ఎంతో అభివృద్ధి చేసి చూపించామని, మరొకసారి అవకాశం కల్పిస్తే పద్నాలుగవ వార్డును అన్ని రంగాల్లో సుందరంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. గత పది సంవత్సరాలలో బి ఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదర్శంగా తీర్చిదిద్దారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీలను విస్మరించి పబ్బం గడుపుకుంటుందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి మోసం చేశారని, మహిళలకు ఇచ్చిన హామీని నెరవేర్చలేదని రెండు వేల ఐదు వందలు ఏ ఒక్క మహిళలకు ఇవ్వలేదని, కల్యాణ లక్ష్మికి తులం బంగారం ఇవ్వలేదని ఆటో డ్రైవర్లను బజార్ల పడవేశారని, విద్యార్థులకు స్కూటీలు ఇస్తానని హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టడని తెలిపారు.. ఈ ఒక్క అవకాశం ఇచ్చి మమ్మల్ని ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు..



# మూడోవసారి ఎన్నికైన వెన్న అశోక్ ను సన్మానించిన మత పెద్దలు

(నేషనలిస్ట్ వాయిస్ ) ఫిబ్రవరి 02,పినపాక ప్రతినిధి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం చింతిర్యాల పంచాయితీ కి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజక వర్గ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్ వరుసగా మూడు సార్లు గెలిచి ఆ పంచాయితీ కి ఉప సర్పంచ్ గా సేవలు అందిస్తున్నాడు.. ఈ సందర్భంగా అమెర్ధ సీ.ఎస్.ఐ చర్చ్ లో బేతం జయరాజు ఆధ్వర్యంలో చింతిర్యాల కాలనీ గ్రామపంచాయతీకి మూడుసార్లు ఉప సర్పంచ్ గా ఎన్నికైన వెన్న అశోక్ కుమార్ తో పాటు కళ్యాణపురం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా ఎన్నికైన చల్లా రాజేష్ ని మరియు ఇటీవల హెవీ వాటర్ ప్లాంట్ మణుగూరు నందు పనిచేసి డిసెంబర్ 31వ తేదీన పదవీ విరమణ పొందిన యన్న అబెధన నాగు మరియు యాస చందు..ఈ మధ్యకాలంలో పోస్టల్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం పొందిన సందర్భంగా వీరందరిని ఘనంగా సన్మానం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సంఘం మత పెద్దలు ప్రెస్ బీటర్, ఆదాం అయ్యగారు, అమ్మగారు, మరియు మాల మహానాడు జిల్లా కార్యదర్శి ప్రధాన కార్యదర్శి కాలువ సంసోన్ మేకల భాస్కర్ పాస్టేట్ ట్రెజరర్ బేతం జయరాజు ఎడెల్లి కాంతారావు, గ్రామ పెద్దలు ఆమీన్ రాజు దేవకృప స్త్రీల మైత్రి మెంబర్స్ సంఘస్తులు మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సమతామూర్తి కేంద్రం సందర్శన

**పెద్దకొత్తపల్లి గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయం**

**బాచారం,తీర్ణంపల్లిలో నూతన గుడి దేవాలయాల నిర్మాణం**

**చినజీయర్ స్వామినీ, కుడికిళ్ల మైహోం రామేశ్వర్ రావు ని కలవడం**

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 2నేషనలిస్ట్ వాయిస్

తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్,పురావస్తు మరియు పర్యాటక శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు పెద్దకొత్తపల్లి మండలంలో వివిధ గ్రామాలలో పెద్దకొత్తపల్లి గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయం మరియు బాచారం,తీర్ణంపల్లిలో నూతన గుడి దేవాలయాల నిర్మాణం కోసం చినజీయర్ స్వామినీ, కుడికిళ్ళ మైహోం రామేశ్వర్ రావు ని పెద్దకొత్తపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ ,మాజీ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి , పెద్దకొత్తపల్లి మండల మాజీ జడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య కలవడం జరిగింది. వారు వెంటనే స్పందించి తమ ట్రస్ట్ ద్వారా కావల్సిన సహాయ, సహకారాలు ఉంటాయని చెప్పడం జరిగింది. చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉండే పురాతన దేవాలయాలతో పాటు,గొప్ప వారసత్వం మరియు సంస్కృతిని కాపాడటం ప్రతి హిందువు బాధ్యత అని అనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ , మాజీ జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య , పెద్దకొత్తపల్లి మాజీ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర రెడ్డి ,బాచర గ్రామ సర్పంచ్ నిమ్మలవెంకటమ్మ శ్రీను ,ఉపసర్పంచ్ తాళ్ళ వెంకటస్వామి ,తీర్నంపల్లి గ్రామ సర్పంచ్ బయ్యన్న, ఉపసర్పంచ్ దశరథ,మాజీ సర్పంచ్ సాలయ్య .పెద్దకొత్తపల్లి మండల మత్స్యకార సంఘం అధ్యక్షుడు గడ్డిగోపుల ఎల్లయ్య ,పెద్దకొత్తపల్లి మండల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజప్రతినిధులు,





ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## సిద్ధార్థ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

నేషనలిస్ట్ వాయిస్:శంకర్‌పల్లి: ఫిబ్రవరి 02:

శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో గల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయ ఆవరణలో సోమవారం సిద్ధార్థ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఉదయం గం. 9 నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు నిర్వహించారు. ఈ క్యాంపులో జనరల్ మెడిసిన్, ఈఎన్ టి, గైనిక్, ఆర్తోపెడిక్ డాక్టర్ లు సుజిత సిద్ధార్థ రెడ్డి, అజయ్ కుమార్, హిమసింధు, అర్షియా షేక్, కృష్ణప్రసాద్, జిఆర్ బిఎస్, బిపి, బరువు, రక్త పరీక్షలతో పాటు పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలో ఉన్న ప్రజలతో పాటు, పక్క గ్రామాల వాసులు 125 మందికి పరీక్షలు నిర్వహించి, టెస్టులతో పాటు మందులు ఉచితంగా అందజేశారు. మేనేజర్ భీమయ్య హెల్త్ క్యాంపు జయప్రదానికి కృషి చేశారు.




## శ్రీ సూర్యనారాయణస్వామి దేవాలయ నిర్మాణం కోసం కొనసాగుతున్న విరాళాలు సేకరణ

దండేపల్లి పిబ్రవరి-02(నేషనలిస్ట్ వాయిస్ )

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం నర్సాపూర్ గ్రామంలో శ్రీ బ్రహ్మరాంబ మల్లికార్జున స్వామి మరియు సాయిబాబా ఆంజనేయస్వామి వెంకటేశ్వరస్వామి ఆలయాలలో నూతనంగా శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం నిర్మాణానికి ఆలయ కమిటీ మరియు గ్రామస్తులు సంకల్పం చేపట్టారు ఆలయ నిర్మాణానికి విరాళాలు సేకరణ చేస్తూ ప్రతి ఊరికి గడపగడప తిరుగుతున్నారు మండలంలోని ప్రజలు సంపూర్ణ మద్దతు ఇస్తూ తమవంతు సేవలు అందిస్తున్నారు



## కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

**- ఈనపల్లి పవన్ సాయి ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి**

నేషనలిస్ట్ వాయిస్ఫిబ్రవరి 02, పినపాక ప్రతినిధి,



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండల కేంద్రంలో సోమవారం జరిగిన సమావేశంలో పవన్ సాయి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ యందు ప్రవేశపెట్టిన 2026-2027 వార్షిక బడ్జెట్ లో విద్యా రంగానికి అన్యాయం చేస్తున్నది. 12 ఏళ్ల మోడీపాలనలో విద్యా రంగానికి కేటాయి ంపులు తగినమొత్తంలో జరగటం లేదు. ఈ సంవత్సరం 53.5 లక్షల కోట్ల మొత్తం బడ్జెట్లో విద్యకు కేటాయించిన నిధులు కేవలం 1,39,289 కోట్లు. ఇది మొత్తం బడ్జెట్లో 2.6 శాతం మాత్రమే! ఈ నిధులు పెరిగినట్లు కనిపించినప్పటికీ మొత్తం బడ్జెట్ లో శాతంలో పెరుగుదల లేదు. కేంద్ర బడ్జెట్ లో కనీసం 10%, జిడిపిలో 6శాతం నిధులు కేటాయించాలని అనేక సంవత్సరాలుగా విద్యావేత్తలు, మేధావులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నా కూడా ప్రభుత్వం కనీసం పట్టించుకునే పరిస్థితి లేదు.తెలంగాణ విభజన హామీ చట్టంలో ఉన్న విద్యాసంస్థలను కేటాయించకుండా, రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కేటాయించకుండా అడుగడుగునా మొండి వైఖరిని ప్రదర్శిస్తుంది. 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్న కూడా తెలంగాణకి రావలసిన నిధులు, హక్కుల గురుంచి నోరుమెదపలేని పరిస్థితి నెలకొన్నది. రాజకీయ ప్రసంగాలు చేయడంలో ముందు వరుసలో ఉండే బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా చేతులు కట్టుకొని ఉంటూ.. తెలంగాణలో ఉన్న విద్యార్థులను, ప్రజలను మోసం చేస్తున్నారు.గత సంవత్సరం బడ్జెట్ 48,21,000,ల కోట్లు కాగా విద్యకు కేటాయించింది 1,28,628 కోట్లు, మొత్తం బడ్జెట్ లో 2.6 శాతం మాత్రమే. బడ్జెట్ కేటాయింపులు లేకుండా బడ్జెట్ ప్రసంగాలు ఎన్ని చేసినా క్షేత్రస్థాయిలో పేద, మధ్యతరగతి ప్రజలకు విద్య అందని ద్రాక్షగా మిగులుతుందఅని అన్నారు.

## విద్య కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేష్ ని కలిసిన

**వెల్జాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 2నేషనలిస్ట్ వాయిస్

-రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ చారకొండ వెంకటేష్ గారిని హైదరాబాద్ లో వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన సందర్భంలో వారు మాట్లాడుతూ వెల్జాల్ గ్రామానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ (ఛ్రా.వా) మార్చి నెలలో మంజూరు చేయడం జరుగుతుందిలి వచ్చే అకాడమీ ఇయర్ నుండి తెలంగాణ పబ్లిక్ స్కూల్ లోనే అడ్మిషన్లు జరుగుతాయి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జి శ్రీనివాసమూర్తి, మాజి సింగల్ విండో చైర్మన్ ఏ అంజయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్ లు బి నర్సింలు, ఎం.ఏ అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, నాయకులు టి కృష్ణయ్య గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కప్ మండలం స్థాయి క్రీడలను ప్రారంభించిన ఎంపీడీఓ రవీంద్ర ప్రసాద్

(నేషనలిస్ట్ వాయిస్ ) ఫిబ్రవరి 02, పినపాక ప్రతినిధి,

అశ్వాపురం మండలం మిట్టగూడెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడలను సోమవారం మండల డెవలప్మెంట్ అధికారి జి. రవీంద్ర ప్రసాద్ ప్రారంభించారు..ఈ క్రీడలలో గెలుపొందిన జట్లను జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఎమ్.ఈ.ఓ వీరాస్వామి,తహసీల్దార్ ఆకారపు మణిధర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. అశోక్ రెడ్డి, మరియు క్లస్టర్ ఇంచార్జ్ లు సత్తిబాబు, వెంకట రామయ్య అలాగే మిట్టగూడెం సర్పంచ్ జిమ్మా ఝాన్సీ, కల్యాణపురం సర్పంచ్ లకావత్ రామారావు తదితరులు పాల్గొన్నారు.



## జనసేన అభ్యర్థులకు బీఫారం అందజేసిన నాయకులు

హుజురాబాద్ 02 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్

హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న జనసేన అభ్యర్థులకు జనసేన పార్టీ తెలంగాణ ప్రచార కార్యదర్శి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ఆర్కే సాగర్ సూచన మేరకు బి ఫాం అందజేసిన హుజురాబాద్ నియోజకవర్గం నాయకులు పల్లె మహేష్ గౌడ్,దేవి శ్రీనివాస్.. గట్టు నారాయణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వచ్చిన అవకాశాన్ని వదులుకోకుండా కష్టపడి పనిచేసి, గెలుపు కోసం కృషి చేయాలని వారు కోరారు .ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె మహేష్ గౌడ్, దేవి శ్రీనివాస్ ,గట్టు నారాయణ, అజయ్, రాజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు



## 16 వార్డుల కాంగ్రెస్ అభ్యర్థులకు బీఫారాలు పంపిణీ

**పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి గారు**

**టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి**

తొర్రూరు ఫిబ్రవరి 2 ( నేషనలిస్ట్ వాయిస్.)

పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని తొరూరు మున్సిపాలిటీలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తిచేసిన ఎమ్మెల్యే శశిని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి. తొరూరు మున్సిపాలిటీలోని 16 వార్డులకు గాను 16 మంది కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు పార్టీ బీఫారాలను పాలకుర్తి శాసనసభ్యురాలు ,యశస్విని రెడ్డి ,మరియు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ,అధికారికంగా,అందజేశారు.ఈ కార్యక్రమం లో నాయకులు అభ్యర్థులకు పార్టీ బీఫారాలను అందజేసి, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ప్రజా పాలనలో జరుగు అభివృద్ధి పనులను గడప గడపకు తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీ పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తొరూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన దృష్టికోణంతో ముందుకు సాగుతోందని, ప్రజల ఆశీర్వాదాలతో ఈ ఎన్నికల్లో అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ బలపరిచిన అభ్యర్థు లందరూ నాయకులు,కార్యకర్తలతోసమన్వయంతో పనిచేసి ప్రజల మద్దతు పొందాలని ఆకాంక్షించారు..టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడే పార్టీ అని, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అదే నిబద్ధతతో పనిచేస్తుందని తెలిపారు. అభ్యర్థు లందరికీ విజయవంతమైన ప్రచారం నిర్వహించి ప్రజల మన్నలు పొంది గెలుపొందాలని బీఫారం ఇచ్చిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహభరిత,వాతావరణము లో. తొరూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, ఈ ఎన్నికల్లో పార్టీ విజయం ఖాయమని నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించు కొంటామని విశ్వాసం వ్యక్తం చేశారు..



## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సీపీ సమీక్ష

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి సభా ప్రాంగణ పరిశీలన**

కరీంనగర్:నేషనలిస్ట్ వాయిస్



ఈ నెల 5వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కరీంనగర్ జిల్లా పర్యటనను పురస్కరించుకుని ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం నాడు చొప్పదండి నియోజకవర్గంలోని గుమ్లాపూర్ సభా ప్రాంగణం, హెలిపాడ్ మరియు పార్కింగ్ స్థలాలను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి పోలీస్ కమిషనర్ (సీపీ) క్షేత్రస్థాయిలో పరిశీలించారు.బారికేడ్ల ఏర్పాటు: సభా ప్రాంగణ మ్యాప్ ఆధారంగా భద్రతా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను, బారికేడ్ల నిర్మాణ శైలిని సీపీ పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పటిష్టమైన బారికేడ్ విధానాన్ని అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రోన్ నిఘా: సభా ప్రాంపాల్గొన్న పరిసర ప్రాంతాలను డ్రోన్ కెమెరాల ద్వారా క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు మరియు భౌగోళిక పరిస్థితులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వివరించారు.ట్రాఫిక్ & పార్కింగ్: సభకు వచ్చే వాహనాల కోసం కేటాయించిన పార్కింగ్ స్థలాలను పరిశీలించి, ట్రాఫిక్ జామ్ కాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.భద్రత: ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ఎక్కడా చిన్నపాటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని సీపీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి క్యాట్ ఒలంపియాడ్ లో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

**మహబూబాబాద్,నేషనలిస్ట్ వాయిస్,ఫిబ్రవరి 2.**

శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ ఒలంపియాడ్ లో జాతీయస్థాయిలో సత్తా చాటి 63 మంది ఎంపిక కాగా, 13 వేల రూపాయల నగదు బహుమతులు,28 మందికి మెడల్స్,22 మందికి మెరిట్ సర్టిఫికెట్లు రాగ, విద్యార్థుల బహుమతుల ప్రధానోత్సవానికి కవి గాయకులు మా ఊరి మల్లేష్ ముఖ్యఅతిథిగా హాజరై సర్టిఫికెట్లు, చెక్కులు అందజేశారని పాఠశాల ప్రిన్సిపాల్ మదార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన కవి గాయకుడు మల్లేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుందని, దానిని గమనించి సాధన చేస్తే విజయం మీ సొంతం అవుతుందని అన్నారు. చదువుకు ప్రపంచాన్ని మార్చే శక్తి ఉందని, చదువుకుంటే అపరిమితమైన జ్ఞానము,గౌరవం లభిస్తుందని అన్నారు.అనంతరం తను రచించిన పాడిన పాటలతో విద్యార్థులను అలరించారు రాదురా ఏ విజయం నీకోసం నాకోసం అనే పాటను పాడినప్పుడు విద్యార్థులు అంతా కేకలతో,చప్పట్లతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.విద్యార్థులను సిబ్బందిని శ్రీ చైతన్య పాఠశాలల చైర్మన్ శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య,ఏజీఎం చేతన్,స్టేట్ అకాడమిక్ కోఆర్డినేటర్ జయరాజు,జోనల్ కో ఆర్డినేటర్లు కృష్ణారావు,పార్వతి,గౌతమి తదితరులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మదార్,డీన్ నరేష్,సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం, ప్రైమరీ,ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ లు ప్రవల్లిక, షహనాజ్,ఏవో సుధాకర్, పిఈటీ యాకయ్య, ఉపాధ్యాయులు కుమారస్వామి, మురళి తదితరులు పాల్గొన్నారు.



## చెంచుగూడెం ఉపాధి హామీ కూలీలతో తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ముఖాముఖి

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 2నేషనలిస్ట్ వాయిస్**

బల్మూర్ మండల పరిధిలోని చెంచుగూడెం ఉపాధి హామీ కూలీలతోతెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ముఖాముఖి,. ఉపాధి హామీ పథకాన్ని దశలవారీగా బిజెపి ప్రభుత్వం నీరుగార్చి వారికి ఉన్నటువంటి పేరును వికసిద్భారత్ రాంజీ అని పేరుని పెట్టాలని బిజెపి ప్రభుత్వం చూస్తుంది .కాబట్టి చిక్కుడు వంశీకృష్ణ ఎమ్మెల్యే అధ్యక్షతన ఉపాధి హామీ కూలీలతో పలు అంశాలను మాట్లాడి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని యధావిధిగా ఉండాలి అని కూలీల డిమాండ్లు 150 రోజులు పెంచాలి .350 రోజువారి వేతనం ఇవ్వాలని .పలు అంశాలపై మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్లు ఉప సర్పంచ్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉపాధి హామీ కూలీలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది .




## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సోసైటీ చైర్మన్ - మూల మధుకర్ రెడ్డి

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఫిబ్రవరి 2.**

బయ్యారం మండల కేంద్రం ఎస్సీ కాలనీలో మబ్బు వెంకన్న అనారోగ్యతో మృతి చెందారు.విషయం తెలుసుకొన్న బయ్యారం సోసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మబ్బు వెంకన్నకుటుంబాన్ని పరామర్శించి మృతదేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.వారి వెంట ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్,రామచంద్రపురం కాంగ్రెస్ నాయకులు మంగీలాల్,ఉపసర్పంచ్ తొట్టికృష్ణ,వార్డు సభ్యులు జాని,బరిగల ఉపేందర్,చెరుకుపల్లి నరసయ్య, పోతుగంటి సుమన్, నీలారపు సతీష్, రాయల సాయికుమార్,రావుల సందీప్,నిమ్మల అఖిల్, నాశబోయిన గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్ధికి సహకరించండి గ్రామపంచాయతీ ఆకస్మిక తనిఖీ ఎంపీఓ రాముడు

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 2నేషనలిస్ట్ వాయిస్**

లింగాల మండల పరిధిలోని పద్మనపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ సోమవారం మండల ఎంపిఓ రాముడు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపి వో గ్రామపంచాయతీలోని రికార్డులను పరిశీలించారు. అభివృద్ధి దిశగా కృషి చేయాలని సూచించారు. గ్రామంలో సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని గ్రామ సర్పంచ్కి సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకర్. పంచాయతీ కార్యదర్శి నిజమోధిన్. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ముడు గంటల లోపల ముగియనున్న నామినేషన్ల ఉపసంహరణ, బి ఫారం ల సమర్పణ

### - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్

**జమ్మికుంట: ఫిబ్రవరి 2,నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నామినేషన్ లు వేసిన అభ్యర్థులు రేపు అనగా మంగళవారం మధ్యాహ్నం 3గంటల వరకు ఉపహరించుకునేందుకు అవకాశం ఉందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు రేపు మధ్యాహ్నం 3గంటల లోపు పలు పార్టీల పేరున నామినేషన్ వేసిన వారు మున్సిపల్ కార్యాలయంలో బిఫాం సమర్పించాలని ఆయన అన్నారు. నామినేషన్ ఉప సంహరించు కునే వారు రేపు మధ్యాహ్నం 3గంటల లోపు ఉపసంహరించుకోవాలని ఆయన తెలిపారు. రిజెక్ట్ అయిన మూడు నామినేషన్లు డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ ఆమోదించినట్లు ఆయన తెలిపారు. ఈ రోజు ఒకరు ఉపసంహరణ చేసుకున్నారు. మొత్తము అభ్యర్థులు 209 కాగా, రేపు మధ్యాహ్నం అనంతరం నామినేషన్ వేసిన అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తామన్నారు.

## వ్యవసాయ క్షేత్రంలో వరి నాటు వేసిన బయ్యారం వ్యవసాయ అధికారి

### - రైతులు అధిక దిగుబడులను సాధించాలి

### - వ్యవసాయఅధికారి కే.రాజు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఫిబ్రవరి 2.**

బయ్యారం మండలంలోని కొత్తపేట పంచాయతీ పరిధిలో కడియాల వెంకట్రావు వ్యవసాయ క్షేత్రం సందర్శించిన మండల వ్యవసాయ అధికారి ఏవో రాజు.వ్యవసాయ క్షేత్రంలో కూలీలతో వరినాట్లు వేసి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో మాట్లాడుతూ వరి నాట్లు వేయడంలో మహారాష్ట్ర కూలీలు తనదైన శైలిలో వరి నాట్లు వేసి కాలి బాటలు విడిచిపెట్టడం జరుగుతుందని,దీని ద్వారా సస్యరక్షణ సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. వ్యవసాయ శాఖ ఎల్లప్పుడూ రైతులకు సాంకేతిక మార్గదర్శకత్వం అందిస్తూ శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహిస్తుందని దీనిని రైతులు ఆచరించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట వ్యవసాయ విస్తరణ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ ఆకస్మిక తనిఖీ ఎం పీ డి ఓ చంద్రశేఖర్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 2నేషనలిస్ట్ వాయిస్**

లింగాల మండల కేంద్రంలోని లింగాల మేజర్ గ్రామపంచాయతీ ఎంపీడీవో చంద్రశేఖర్ ఆకస్మిక తనిఖీ చేశారు. అదేవిధంగా నూతనంగా వచ్చిన పంచాయతీ కార్యదర్శి మల్లేష్ కు చార్జ్ ఇచ్చారు. గ్రామపంచాయతీలో అందరితో కలిసి వెలిసి ఉండి సమస్యలు రాకుండా చూసుకోవాలని సర్పంచ్, ఉప సర్పంచ్, కు ఎప్పటికప్పుడు తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేసే విధంగా చూడాలని కోరారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి మల్లేష్ కి గ్రామ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ బుడ్డయ్య శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వెంకట్. వెంకటయ్య. మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నవ్వు ఒక దివ్య ఔషదాం

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఫిబ్రవరి 2.**

నవ్వు ఒక దివ్యౌషధం,ఇది శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని వైద్యులు చెబుతున్నారు.ప్రతిరోజూ కనీసం10-15 నిమిషాలు మనస్ఫూర్తిగా నవ్వడం వల్ల ఒత్తిడి,ఆందోళన తగ్గుతాయని, రోగనిరోధక శక్తి పెరుగుతుంది,గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.నవ్వు ఫీల్-గుడ్ హార్మోన్లను విడుదల చేసి, నొప్పిని తగ్గించి,ముఖ సౌందర్యాన్ని పెంచుతుంది.నవ్వు వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు నవ్వినప్పుడు శరీరం ఎండార్ఫిన్లను విడుదల చేస్తుంది,ఇవి ఒత్తిడి హార్మోన్ అయిన కార్టిసాల్‌ను తగ్గించి, మానసిక ప్రశాంతతను ఇస్తాయి.నవ్వు రోగనిరోధక వ్యవస్థను యాక్టివేట్ చేస్తుంది,దీనివల్ల యాంటీబాడీలు ఉత్పత్తి అయి ఇన్ఫెక్షన్లను తగ్గిస్తాయి.రక్త ప్రసరణను సజావుగా చేసి, అధిక రక్తపోటును తగ్గించడంలో నవ్వు సహాయపడుతుంది.గట్టిగా నవ్వడం వల్ల కడుపు కండరాలు కదలికకు గురై, కండరాల సడలింపుకు సహాయపడుతుంది.నవ్వు ముఖ కండరాలకు వ్యాయామంలా పనిచేసి, ముఖ సౌందర్యాన్ని పెంచుతుంది. నవ్వకపోవడం వల్ల దీర్ఘకాలిక సమస్యలు వచ్చే అవకాశం ఉంది, కాబట్టి ప్రతిరోజూ నవ్వడం అలవాటు చేసుకోండి.సామాజిక సంబంధాలు: నవ్వు ఇతరులతో సంబంధాలను మెరుగుపరుస్తుందని మానసిక వైద్యులు సైతం అంటున్నారు.



## అమ్మాయి పల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ బిల్డింగ్ కు స్థలం సేకరణ

### ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న గ్రామ సర్పంచ్ కవిత ప్రభంజన్ గౌడ్

**చిన్నంబావి మండలంనేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో ఎన్నో సంవత్సరాల నుంచి గ్రామపంచాయతీ బిల్డింగ్ లేకపోవడం చాలా ఇబ్బందులకు గురవుతున్న గ్రామ ప్రజలు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మేము గెలుస్తే గ్రామపంచాయతీ బిల్డింగ్ స్థల సేకరణ చేసి ప్రభుత్వం ద్వారా బిల్డింగు శాంక్షన్ చేయించి గ్రామపంచాయతీ నిర్మాణ పనులు చేపడుతూ గ్రామ ప్రజలకు గ్రామపంచాయతీ బిల్డింగ్ అందుబాటులోకి తీసుకొస్తామని ఎలక్షన్ ముందర హామీ ఇచ్చిన సర్పంచ్ కవిత ప్రభంజనం గౌడ్. ఇచ్చిన మాట ప్రకారం ప్రజలు విశ్వాసాన్ని నమ్మి ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ అదే మాట ప్రకారంగా అధికారులతో రాజకీయ నాయకులతో గ్రామ ప్రజలతో మమేకమై గ్రామపంచాయతీ నూతన బిల్డింగు కొరకు స్థలము సేకరించడం జరిగింది. అధికారులను సమన్వయం చేసుకొని బిల్డింగ్ త్వరలో పూర్తి చేసి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## ప్రజాసేవే మా లక్ష్యం ప్రజావాణిలో ప్రజలతో నేరుగా సంభాషించిన

### వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపీఎస్

### ప్రజావాణిలో పోలీసుల స్పందనకు న్యాయం

### ఫిర్యాదుదారుల్లో విశ్వాసం సంతృప్తి

### సోమవారం ప్రజావాణిలో 10 ఫిర్యాదుల స్వీకరణ

**చిన్నంబావి మండలంనేషనలిస్ట్ వాయిస్**

వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 10 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను నేరుగా జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపీఎస్ కు వినిపించారు. ప్రజల సమస్యలను నేరుగా విని, వాటికి తక్షణ పరిష్కారం చూపడమే పోలీసుశాఖ యొక్క ప్రధాన బాధ్యత. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా ముందుకు తీసుకురావాలని ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును సున్నితంగా పరిశీలించి, సంబంధిత అధికారుల ద్వారా చట్టబద్ధంగా, వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. బాధితులకు న్యాయం జరిగే విధంగా పోలీసుశాఖ ఎల్లప్పుడూ అంకితభావంతో పని చేస్తుందని ప్రజలు పోలీసు శాఖపై నమ్మకం ఉంచి, సమస్యల పరిష్కారానికి ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే మా లక్ష్యమని ఎస్పీ అన్నారు. 02 - భూ వివాదాలపై ఫిర్యాదులు 02- భార్యాభర్తల మధ్య సమస్యలు, 06 -పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు సంబంధిత స్టేషన్లో వారిగా సమస్యలు పరిష్కార ఏవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.



# శిక్షణను సద్వినియోగం చేసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

## - నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 2నేషనలిస్ట్ వాయిస్

ప్రజలకు మెరుగైన పాలన అందించాలంటే ప్రభుత్వ అధికారులు తమ నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని, పాలనలో సామర్థ్యం పెంపొందించడంలో క్షేత్రస్థాయి పరిశీలన ఆధారిత శిక్షణ తరగతులు కీలక పాత్ర పోషిస్తాయని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ శిక్షణ కేంద్రంలో హైదరాబాద్ మానవ వనరుల అభివృద్ధి శిక్షణ సంస్థ (ఎంహెచ్ఆర్డీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నల్లమల్ల టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ అటవీ ప్రాంతంలో ట్రెక్కింగ్, స్టడీ టూర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఊడ.. నూతనంగా ఎంపికైన గ్రూప్× అధికారుల కోసం ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజాపాలనలో అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు, ప్రభుత్వ విధానాల అమలుపై ప్రాయోగిక అవగాహన కల్పించడమే ఈ శిక్షణా కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. శిక్షణను అధికారులు సద్వినియోగం చేసుకొని, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు. నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఉన్న ఆధ్యాత్మిక దేవాలయాలు, ప్రకృతి సౌందర్య ప్రదేశాలు, వన్యప్రాణులు, వివిధ రకాల పక్షులు, జంతువులతో పాటు అక్కడ నివసిస్తున్న చెంచు గిరిజనుల జీవన విధానం, నైపుణ్యాలు, సామాజికఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేయాలని శిక్షణ పొందుతున్న అధికారులకు కలెక్టర్ సూచించారు. స్టడీ టూర్‌లో భాగంగా తొలి రోజు నల్లమల్ల అటవీ ప్రాంతంలోని సలేశ్వరం, అక్కమహాదేవి ఆలయాలను సందర్శించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సందర్శన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అందుబాటులో ఉంటారని, సమస్యలు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సూచించారు.నల్లమల అందాలను ప్రత్యక్షంగా వీక్షిస్తూ ప్రకృతి




అనుభూతిని పొందాలని, దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిన అమ్రాబాద్ నల్లమల పెద్దపులుల అభయారణ్యంలోని దట్టమైన అడవులను సందర్శించి అధ్యయనం చేయాలని కలెక్టర్ కోరారు. నల్లమల అటవీ ప్రాంతం జలపాతాలు, గుహలు, దట్టమైన వృక్షజాలం, సమృద్ధమైన జంతుజాలంతో ప్రకృతి అందాలకు నిలయంగా ఉందని తెలిపారు.
చరిత్రను ప్రతిబింబించే శాసనాలు, ప్రకృతి సౌందర్యాన్ని పరిచయం చేసే వాగులువంకలు, కృష్ణా తీరం వెంబడి ఉన్న ఆధ్యాత్మిక క్షేత్రాలు, దట్టమైన అడవుల్లో వన్యప్రాణుల సందళ్లు కలసి నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట అటవీ ప్రాంతాన్ని ప్రత్యేకంగా నిలబెడుతున్నాయని, ఈ అధ్యయన పర్యటన ద్వారా అనేక అనుభూతులను అందిపుచ్చుకొని శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, అదనపు కలెక్టర్ అమరేందర్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, డా. డి. తిరువెంగళ చారి, కోర్స్ కోఆర్డినేటర్,కంబైన్డ్ ఫౌండేషన్ కోర్స్ , గ్రూప్ –× సర్వీస్ అధికారులు 2026 (బ్యాచ్×) తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకై సీసీ కెమెరాల ఏర్పాటు

## - సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ

బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఫిబ్రవరి 2.

బయ్యారం నుండి మహబూబాబాద్ వెళ్లే రహదారి వెంట లారీ ఆఫీస్ సమీపంలో కొన్ని రోజుల నుండి చెత్త చెదారం,కొబ్బరి బొండాల వ్యర్థాలను వేయడం వలన ప్రదేశం అంత దుర్వసన వస్తుందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.. దీనితో డంపింగ్ యాడ్ లో కాకుండా జన సంచారానికి దగ్గరలో చెత్త ఉండటం ప్రజలకి బాగా ఇబ్బందులు కలుగుతున్నాయని అందిన పిర్యాదుల మేరకు జగ్గుతండా సర్పంచ్ స్పందించి పంచాయతీ నుంచి పలుమార్లు చెప్పిన కూడా కొంతమంది చెత్త వేయడం వలన జన సంచారానికీ, పర్యావరణానికి ఇబ్బందిగా మారిందని అన్నారు.సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ,ఉప సర్పంచ్ గుంజ వీరాస్వామి ఆధ్వర్యంలో సిసి కెమెరాల ఏర్పాటు చేసి నిఘా పెట్టడం జరిగిందన్నారు. రోడ్డు పక్కన చెత్త వేసిన వాళ్ళను గుర్తించి పంచాయతీ ద్వారా పన్ను విధించబడునని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఉష,సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నేషనలిస్ట్ వాయిస్‌రుద్రంగి

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి సర్పంచ్ గండి నారాయణ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతి మాట్లాడుతూ.నిన్నటి రోజున బిఆరెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దిష్టిబొమ్మను దహనం చేయడం సరికాదని అలాంటి అరాచకాలు మానుకోవాలని హెచ్చరించారు.సిట్ విచారణకు కేసిఆర్ భయపడుతున్నారని ఈ కేసులో ఇప్పటికే ప్రభాకర్ రావు సంతోష్ రావు హరీష్ రావు కేటీఆర్ ల వాంగ్మూలాలను రికార్డు చేయడం జరిగిందని అన్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాగు కేసిఆర్ కు శిక్ష తప్పదని బిఆరెస్ శ్రేణులు గ్రహించి అయోమయంలో పడిపోయి రాష్ట్రంలో అలజడి సృష్టించాలని చూస్తున్నారని అన్నారు.కేసీఆర్ తప్పు చేయని నిజాయితీ పరుడైతే సిట్ అధికారులు విచారణ కొరకు నోటీస్ ఇవ్వడన్నీ ఎందుకింత రాదంతం చేస్తున్నారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి చేస్తూన్నా అభివృద్ధి సంక్షేమ పథకాలను చూడలేక జీర్ణించుకోలేక బిఅరెస్ నాయకులు నిరసనలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని అన్నారు.రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు తప్పదని బిఆరెస్ శ్రేణులు క్రింది స్థాయిలో అలజడి సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో,ఉపసర్పంచ్ మాడిశెట్టి అభిలాస్,మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య,ఎర్రం గంగనర్సయ్య,తర్రె మనోహర్,గడ్డం శ్రీనివాస్,తర్రె లింగం,పల్లి గంగాధర్,గుగ్గిళ్ల వెంకటేష్,కేసిరెడ్డి నర్సారెడ్డి, పుట్కాపు మహిపాల్,ద్యావల రవి,అక్కినపెల్లి శ్రీనివాస్,ఎర్రం రాజలింగం,ఎర్రం అరవింద్, పున్నూరి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు....



# సిరిసేడు పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడలు

జమ్మికుంట: ఫిబ్రవరి 2,నేషనలిస్ట్ వాయిస్

ఇల్లందకుంట మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు సోమవారం సిరిసేడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని తహశీల్దార్ భాస్కర్, ఎంపీడీవో రాజేశ్వర్ రావు, మండల విద్యాధికారి రాములు నాయక్, ప్రారంభించారు.. గ్రామీణ ప్రాంతా యువతి యువకుల క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడం కోసమే సీఎం కప్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు నియోజకవర్గస్థాయిలో క్రీడలు ఉంటాయని తెలిపారు. యువత ఇతర వ్యాపకాలను పక్కనపెట్టి క్రీడల వైపు ఆసక్తి చూపాలని దీంతో దేహదారుఢ్యం పెరగడంతో పాటు మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. సీఎం కప్ క్రీడలలో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ బాలబాలికలకు పోటీలు నిర్వహించారు.. వాలీబాల్ లో మొదటి విజేతగా ఇల్లంతకుంట ద్వితీయ స్థానంలో సిరిసేడు జట్టు నిలిచిందని, ఖో ఖో లో సిరిసేడు జట్టు మొదటి విజేతగా, ఇల్లంతకుంట ద్వితీయ స్థానంలో, కబడ్డీలో ఇల్లందకుంట మొదటి స్థానం, మల్యాల ద్వితీయ స్థానంలో విజేతలుగా నిలిచినట్లు తెలిపారు. విజేతలకు ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్,తహశీల్దార్ భాస్కర్, ఎంపీడీవో రాజేశ్వర్ రావు, మండల విద్యాధికారి రాములు నాయక్, సిరిసేడు సర్పంచ్ రేనుకుంట్ల శ్యామల–కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, ఎస్ సి జి ఎఫ్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేసినట్లు తెలిపారు.



# నందివనపర్తి బడి రుణం తీర్చుకుంటాం 2006-07 బ్యాచ్ పూర్వ విద్యార్థుల మహత్కార్యం

ఇబ్రహీంపట్నం, 02 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్

రంగారెడ్డి జిల్లా, యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006–07 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ పాఠశాల అభివృద్ధి కోసం నడుం బిగించారు. ఆదివారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మొత్తం 68 మంది మిత్రులు తాము చదువుకున్న పాఠశాల వాతావరణంలో 19 సంవత్సరాలు గడిచిన సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆ లింగనాలు చేసుకొని టీచర్ కొట్టిన బెత్త దెబ్బలను ఆనాటి మధుర జ్ఞాపకాలు చిలిపి చేష్టలను గుర్తు చేసుకుంటూ పలకరించుకున్నారు. మిత్రులందరు కలిసి ఉండాలని ప్రమాణాలు చేసుకున్నారు సాటి మిత్రులకు ఎలాంటి కష్టం వచ్చినా అందరం కలిసికట్టుగా ఉండి వారికి చేయూతనివ్వాలని ప్రతిజ్ఞ చేసుకున్నారు. అలాగే వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకున్నారు. తాము చదివిన పాఠశాల పురోగతికి అండగా ఉంటామని తెలిపారు. వచ్చే ఏప్రిల్ నెలలో గురువులను గౌరవించేందుకు గురు వందనం కార్యక్రమాన్ని, అలాగే డిసెంబర్‌లో జరగబోయే పాఠశాల డైమండ్ జూబ్లీ వేడుకల నాటికి పాఠశాల భవన మరమ్మతులు అభివృద్ధి పనులకు తమ బ్యాచ్ తరపున పూర్తి సహకారం అందించాలని అందరూ ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించి, గత పది రోజులుగా ప్రతి ఒక్క మిత్రుడిని సమన్వయం చేసిన బొడ్డు శ్రీనివాస్ కృషిని తోటి మిత్రులు కొనియాడారు. వీరికి తోడుగా ఉంటూ అందరినీ కోఆర్డినేట్ చేసిన కె. శ్రీనివాస్, జె. శ్రీశైలం, ఎండి బిలాల్, ఎస్. బలరాజ్, పి. జంగయ్య, శివలింగం, లింగస్వామి, ప్రభాకర్, సాయి కృష్ణ, కుమార్, శేఖర్, రమేష్, తేజస్విని, రామశ్రీ, పారిజాత ఇతర మిత్రుల సహకారాన్ని అందరూ అభినందించారు. 19 ఏళ్ల సుదీర్ఘ కాలం తర్వాత 68 మందిని ఒక్కటి చేయడంతో పాటు, చనిపోయిన తమ 4గురు మిత్రులు శ్రీనివాస్, హలీమా, బలరాజ్, నిర్మల గుర్తు చేసుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు. తమ పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని పూర్వ విద్యార్థుల బృందం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.




# పదో తరగతి ప్రతిభకు భారీ ప్రోత్సాహకం

- స్టేట్ టాపర్ కు రూ.5 లక్షలు - జిల్లా టాపర్ కు రూ. 2 లక్షలు
- మండల టాపర్ కు రూ.10 లక్షలు
- డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రావణ్, యూనిట్ మేనేజర్ రాజా గౌడ్.

నేషనలిస్ట్ వాయిస్/చిన్నశంకరంపేట ఫిబ్రవరి 2

మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం చందంపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని సుచిత్ర బ్రాంచ్ ఆధ్వర్యంలో , చందంపేట జిల్లా పరిషత్ పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు. పదవ తరగతి లో జిల్లాస్థాయి, మండల స్థాయిలో, ప్రతాపంగా నిలిచిన విద్యార్థులకు శ్రీరామ ఫైనాన్స్ కంపెనీ యజమాని తరుపున రాష్ట్రస్థాయిలో 5 లక్ష రూపాయలు, రెండో స్థాయిలో 3 లక్షల రూపాయలు మనీ ప్రైస్ ఇస్తామని విద్యార్థులకు భరోసా కల్పించారు. కంపెనీ వారు విద్యార్థులకు మనీ ప్రైస్ తోపాటు నగదు రూపాయలు విద్యార్థులకు అందించడం ఎంతో సంతోషకరమని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ,శ్రీనివాస్ అన్నారు. కచ్చితంగా మా పాఠశాల నుండి మండల స్థాయిలో ఉత్తమ విద్యార్థులు ఎంపిక అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.




# అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన సర్పంచ్ శాంతి కిషన్ నాయక్

బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఫిబ్రవరి 2.

బయ్యారం మండల కేంద్రంలోనీ ముస్తఫా నగర్ అంగన్వాడీ సెంటర్ ను బయ్యారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. అంగన్వాడీ సెంటరులో పిల్లలు,గర్భిణులు,బాలింతలు ఎంత మంది రిజిస్టర్ అయి ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి ప్రభుత్వం ఇచ్చే ఫుడ్ గుడ్డు, పోషక ఆహారం ఇస్తూ చిన్న పిల్లల బరువును చెక్ చేశారు.సెంటర్ లో ఉన్న అన్ని పరిసరాలు చూసి అంగన్వాడీ కార్యకర్త లలిత పనితిరును అభినందించారు.




# అంగరంగ వైభవంగా మల్లన్న స్వామి కళ్యాణం

భక్తిపారవశ్యంలో పులకించిన భక్తులు .

రాజకీయ ప్రముఖుల రాకతో సందడి

భారీగా తరలివచ్చిన భక్తులతో కులాహలంగా మారిన మల్లన్న జాతర.

శంషాబాద్. ఫిబ్రవరి 2. నేషనలిస్ట్ వాయిస్.

శంషాబాద్ పట్టణంలోని మల్లన్న గడ్డలో వెలసిన మల్లన్న స్వామి ఆలయంలో ఆదివారం స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మల్లన్న ఆలయ కమిటీ. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ సంప్రదాయం ప్రకారం భక్తులు బోనాలు సమర్పించారు. మరోవైపు ఒగ్గు కథ బృందం భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఆదివారం జరిగిన మల్లన్న స్వామి కళ్యాణ వేడుకల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. టిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి. రాజేంద్రనగర్ బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు . భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వేడుకలలో మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా. దూడల వెంకటేష్ గౌడ్. సుష్మా మహేందర్ రెడ్డి. బండి గోపాల్ యాదవ్. తోకల మురళీ యాదవ్. అజయ్. పోతుగంటి దయానంద్. మేకల వెంకటేష్ ముదిరాజ్. జహంగీర్ ఖాన్. అంజాద్. సురేష్. సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కీర్తిశేషులు పిల్లనగ్రోయిల మల్లేష్ యాదవ్ ఆశీస్సులతో ధర్మకర్త పిల్లనబోయిల నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాన్న వాళ్ల కుమారి యాదవ్. పిల్లల గ్రోయిల నాగేష్ యాదవ్. ఆలయ కమిటీ సభ్యులు పి సంజయ్ యాదవ్. పి కిషోర్ యాదవ్. టి రవి యాదవ్. మల్లికార్జున్ యాదవ్. ఆకాష్ యాదవ్. జ్ఞానేశ్వరి యాదవ్. గోపాల్ రావు యాదవ్. వెంకటేష్ యాదవ్. కృష్ణ యాదవ్. బల్ల శ్రీకాంత్ యాదవ్. బి సతీష్ యాదవ్. ప్రశాంత్ యాదవ్. మానుక రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# జనసేన పార్టీ బెల్లంపల్లి నుంచి తొలి బీ-ఫారం అందుకున్న ఒకే ఒక అభ్యర్థి అశ్విని క్రిష్ణ

**దండేపల్లి ఫిబ్రవరి 2:(నేషనలిస్ట్ వాయిస్)**

పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ నుంచి తొలి బీ-ఫారం అభ్యర్థిగా 18వ వార్డు నుంచి శ్రీమతి అశ్విని కృష్ణ ఎంపికయ్యారు. జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ మంతెన సంపత్, మంచిర్యాల జిల్లా నాయకులు తన్నీరు మధుకర్ బెల్లంపల్లిలో శ్రీమతి అశ్విని కృష్ణ కు అధికారికంగా బీ-ఫారం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, కాంట్రాక్టర్ బస్తీ 18వ వార్డు ప్రజలు భారీ మెజార్టీతో శ్రీమతి అశ్విని కృష్ణ ను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి ప్రజల మద్దతు పెరుగుతుందని తెలిపారు.ఇందులో పి ఓ సి సభ్యులు సలిగంటి శ్రీనివాస్,మేకల పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.



# 15 వ వార్డ్ లో చకిలేల ఆలి వేణి నాగరాజు ఇంటింటి ప్రచారం

## కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.

## బి.ఆర్.ఎస్.నాయకులు పనిరాజ్ మణిరాజ్

**తొర్రూరు ఫిబ్రవరి 02 నేషనలిస్ట్ వాయిస్**

మున్సిపల్ పరిధిలోని 15 వార్డులో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చెకిలేల అలివేణి నాగరాజు పార్టీ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ఓటు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించ గలరని కోరారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో 15వ వార్డును అభివృద్ధి పథంలో ముందు ఉంచుతామని అన్నారు. కార్యక్రమంలో మణిరాజ్, మణిరాజ్ చకిలేల. శోభన్, కందిమల్ల .రమేష్, తేరాల సోమన్న, కుర్ర.శ్రీనివాస్ ,బొల్లు రాజు, బొమ్మెరపోయిన ఐలయ్య, ఠాకూర్ నిఖిల్, మూల హరీష్, గజ్జల జీవన్, ఇమ్మడి.దీప,వల్లపు.మల్లమ్మ, బొమ్మెర బోయిన అమృత,మరియు వార్డు కార్యకర్తలు మహిళా నాయకులు, పాల్గొని ఓటర్లకు బొట్టు పెడుతూ కార్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



# గుర్రాల స్వప్న శ్రీనివాస్ ఇంటింటా ప్రచారం!!

## - కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించండి

**సుల్తానాబాద్, ఫిబ్రవరి-02 నేషనలిస్ట్ వాయిస్**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పద్నాలుగవ వార్డు నుండి బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గుర్రాల స్వప్న శ్రీనివాస్ మంగళవారం వార్డులో ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా తిరిగి ఓటర్లను అభ్యర్థించారు. గతంలో తాము కౌన్సిలర్ గా ఈ వార్డు ప్రజలకు ఎంతో అభివృద్ధి చేసి చూపించామని, మరొకసారి అవకాశం కల్పిస్తే పద్నాలుగవ వార్డును అన్ని రంగాల్లో సుందరంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. గత పది సంవత్సరాలలో బి ఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదర్శంగా తీర్చిదిద్దారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీలను విస్మరించి పబ్బం గడుపుకుంటుందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి మోసం చేశారని, మహిళలకు ఇచ్చిన హామీని నెరవేర్చలేదని రెండు వేల ఐదు వందలు ఏ ఒక్క మహిళలకు ఇవ్వలేదని, కల్యాణ లక్ష్మికి తులం బంగారం ఇవ్వలేదని ఆటో డ్రైవర్లను బజార్ల పడవేశారని, విద్యార్థులకు స్కూటీలు ఇస్తానని హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టదని తెలిపారు.. ఈ ఒక్క అవకాశం ఇచ్చి మమ్మల్ని ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు..







# “మహిళల భద్రతే మా ప్రాధాన్యత“ మల్కాజ్‌గిరి కమిషనరేట్ మహిళా భద్రత డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీమతి టి. ఉషా రాణి

**మల్కాజిగిరి నేషనలిస్ట్ వాయిస్**

మల్కాజ్‌గిరి కమిషనరేట్ మహిళా భద్రత డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ, బాలికలు మరియు మహిళలను వేధించే ఎవరినీ పోలీసులు వదిలిపెట్టరని, మహిళలు భయం లేకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. బస్ స్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌లు, మెట్రో స్టేషన్‌లు, పాఠశాలలు, కళాశాలలు, కూరగాయల మార్కెట్‌లు మరియు ఇతర బహిరంగ ప్రదేశాలలో షీ టీమ్‌లు సాధారణ దుస్తులలో మోసపూరిత ఆపరేషన్లు నిర్వహిస్తున్నాయని ఆమె తెలియజేశారు. మహిళలను వేధించే లేదా వేధించే వ్యక్తులను సరైన ఆధారాలతో పట్టుకుని, కోర్టుల ముందు హాజరుపరుస్తున్నారు మరియు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ అందిస్తున్నారు. మల్కాజ్‌గిరి కమిషనరేట్‌లోని మహిళా భద్రత డీసీపీ పర్యవేక్షణలో, ఎల్‌బీ నగర్‌లోని సీపీ క్యాంప్ ఆఫీస్‌లో ఈవ్-టీజర్లకు కౌన్సెలింగ్ సెషన్‌లు నిర్వహించారు. ఈ కాలంలో, మహిళలు మరియు బాలికలపై వేధింపులకు పాల్పడిన మొత్తం 81 మంది నేరస్థులను (64 మంది మేజర్లు మరియు 17 మంది మైనర్లు) షీ టీమ్స్ అరెస్ట్ చేశాయి. ాదీ నగర్‌లోని జూ క్యాంప్ ఆఫీస్‌లో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో, ప్రొఫెషనల్ కౌన్సెలర్ల సహాయంతో కౌన్సెలింగ్ అందించబడింది. ఇంకా, ఈ నెల 1 నుండి 15 వరకు మొత్తం 97 ఫిర్యాదులు అందాయి.

**ఫిర్యాదుల స్వభావం:**

ఫోన్ కాల్స్ ద్వారా వేధింపులు - 17 సోషల్ మీడియా అప్లికేషన్ల ద్వారా వేధింపులు - 36 ప్రత్యక్ష/శారీరక వేధింపులు - 44

**తీసుకున్న చర్యలు:**

క్రిమినల్ కేసులు నమోదు చేయబడ్డాయి - 9 చిన్న చిన్న కేసులు నమోదు చేయబడ్డాయి - 29 కౌన్సెలింగ్ అందించబడింది - 52 మంది

**ముఖ్యమైన కేసులు:**

స్త్రీని వేధించారు మరియు వ్యక్తిగత ఫోటోలను అప్‌లోడ్ చేస్తామని బెదిరించారు: ాఎజు టీం అందుకున్న ఫిర్యాదు ఆధారంగా, ఒక యువతి తన సహోద్యోగి పదేపదే తనపై సంబంధం పెట్టుకోవాలని ఒత్తిడి తెచ్చారని ఫిర్యాదు చేసింది. తరువాత, అతను మరో మహిళతో కూడా సంబంధం కలిగి ఉన్నాడని ఆమెకు తెలిసింది, ఇది వివాదాలకు దారితీసింది మరియు వారు జూన్ 2024లో విడిపోయారు. ఆ తర్వాత, ఇద్దరూ వేర్వేరు కంపెనీలలో చేరారు. సుమారు మూడు నెలల క్రితం, నిందితుడు ఫిర్యాదుదారు ప్రస్తుతం పనిచేస్తున్న కార్యాలయంలో చేరాడు మరియు ఆమెను వివాహం చేసుకోవాలని బలవంతం చేయడం ప్రారంభించాడు. ఆమె నిరాకరించడంతో, ఆమెను బ్లాక్ మెయిల్ చేయడానికి మరియు వేధించడానికి ఆమె వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేస్తానని బెదిరించాడు. షీ టీమ్ వెంటనే చర్య తీసుకుంది, పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.

**రోడ్డుపై నడుచుకుంటూ వెళుతుండగా మహిళను వేధించారు:**

షీ టీమ్‌కు అందిన ఫిర్యాదు ఆధారంగా, ఒక ప్రైవేట్ కంపెనీలో విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా, ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి రోడ్డుపై తనతో అసభ్యంగా ప్రవర్తించారని ఒక మహిళ ఫిర్యాదు చేసింది. నేరస్థులు ఆమె చెవిపై కొట్టి వెంటనే అక్కడి నుండి పారిపోయారు. షీ టీమ్ వెంటనే స్పందించి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసింది.

**కాలేజీ విద్యార్థినిని వేధించిన వ్యక్తిపై కేసు నమోదు:**

షీ టీంకు అందిన ఫిర్యాదు ఆధారంగా, ఒక కళాశాల విద్యార్థి తండ్రి తన కుమార్తె కళాశాలకు వెళ్లేటప్పుడు నిరంతర వేధింపులను ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదు చేశారు. బాధితురాలు ఒక ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ చదువుతోంది మరియు ఉదయం వేళల్లో బస్ స్టాప్ నుండి ప్రతిరోజూ ఆమె కళాశాల బస్సు ఎక్కుతుంది. గత కొన్ని నెలలుగా, తెలియని మధ్య వయస్కుడైన వ్యక్తి క్రమం తప్పకుండా బస్టాప్‌కు వచ్చి విద్యార్థినిని అనుసరిస్తున్నాడు. అతను ఆమెను అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం మరియు అనుచిత పదాలను ఉపయోగించడం ద్వారా వేధించాడు, దీని వలన తీవ్ర భయం, మానసిక ఒత్తిడి మరియు ఆందోళన ఏర్పడింది. షీ టీం వెంటనే చర్య తీసుకుంది, పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసింది మరియు నిందితుడిపై చట్టపరమైన చర్యలు ప్రారంభించింది.

**ఒక యువతిని వేధించినందుకు పెట్టీ కేసు నమోదు చేయబడింది:**

షీ టీంకు అందిన ఫిర్యాదు ఆధారంగా, ఒక యువతి గుర్తు తెలియని వ్యక్తి తనను నిరంతరం వెంబడిస్తున్నాడని, భయం మరియు ఆందోళన కలిగిస్తున్నాడని నివేదించింది. ఆమె సహాయం కోసం షీ టీంను సంప్రదించింది. నేరస్థులను పట్టుకోవడానికి షీ టీం వెంటనే పాఠశాల ప్రాంతంతో సహా కీలక ప్రదేశాలలో మోసపూరిత ఆపరేషన్ నిర్వహించింది. ప్రతివాదులను గుర్తించి అరెస్టు చేశారు. దీని ప్రకారం, సంబంధిత విభాగాల కింద పోలీస్ స్టేషన్‌లో ఈ-పెట్టీ కేసు నమోదు చేయబడింది.

**అవగాహన కార్యక్రమాలు:**

ఈ నెలలో 2026 జనవరి 1 నుండి 15 వరకు, మల్కాజ్‌గిరి షీ టీమ్స్ 36 అవగాహన కార్యక్రమాలను నిర్వహించి, మహిళలకు సంబంధించిన చట్టాలు, హక్కులు, నేరాలు మరియు భద్రతా జాగ్రత్తలపై సుమారు 4,566 మందికి అవగాహన కల్పించాయి.

**మెట్రో రైలు డెకాయ్ ఆపరేషన్లు:**

మెట్రో రైళ్లలో నిర్వహించిన డెకాయ్ ఆపరేషన్లలో, మహిళలు మాత్రమే ఉండే కంపార్ట్‌మెంట్లలో 3 మంది పురుషులు ప్రయాణిస్తున్నట్లు కనుగొనబడింది. వారికి మెట్రో స్టేషన్ అధికారుల ద్వారా జరిమానాలు విధించబడ్డాయి. వేధింపులను ఎదుర్కొంటున్న మహిళలు వెంటనే మల్కాజ్‌గిరి వాట్సాప్ నంబర్: 8712662111 లేదా సంబంధిత ప్రాంతం షీ టీమ్ నంబర్‌ల ద్వారా షీ టీమ్‌లను సంప్రదించాలని సూచించారు: బేగంపేట 8712665300 జవహర్‌నగర్ 8712662601 ఎల్‌బి నగర్ 8712662602 మల్కాజ్‌గిరి 871266 2603 మేడిపల్లి 871266 2600 వనస్థలిపురం 8712662604 ఉప్పల్ 8712665299 మహిళలు భయం లేకుండా సంఘటనలను నివేదించ మని ప్రోత్సహించబడ్డారు. ఈ కార్యక్రమంలో ఏ సి పి షీ టీమ్స్ పి. వెంకటేశ్వర్లు, ఇన్‌స్పెక్టర్ ఎం. ముని, అడ్మిన్ ాx శ్రీ రాజు, షీ టీమ్ సిబ్బంది మరియు కౌన్సెలర్లు పాల్గొన్నారు.

# బడ్జెట్లో బలహీన వర్గాలకు మొండి చేయి

## సర్పంచ్ గండినారాయణ

**నేషనలిస్ట్ వాయిస్‌రుద్రంగి**



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ అట్టడుగు బడుగు బలహీనవర్గాల ఆశలపై నీళ్లు చల్లిందని సర్పంచ్ గండి నారాయణ విమర్శించారు. మొత్తం రూ. 53.47 లక్షల కోట్ల భారీ బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ వర్గాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం శోచనీయ మన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత పేదలకు జీవనాధారమైన ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించడం ఈ వర్గాల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యాన్ని చాటుతోందని ఆయన ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా గండి నారాయణ మాట్లాడుతూ.. విద్యా, ఆర్థిక స్వావలంబన కోసం ఎదురుచూస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, గురుకులాలు మరియు హాస్టళ్లకు పెద్దపీట వేస్తారని ఆశించామని, కానీ ప్రస్తుత కేటాయింపులు తీవ్ర నిరాశను మిగిల్చాయన్నారు. వ్యవసాయం, నైపుణ్యాభివృద్ధి మరియు సంక్షేమ రంగానికి నిధులు తగ్గించడం వల్ల అట్టడుగు వర్గాలు మరింత ఇబ్బందుల్లోకి నెట్టబడతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది కేవలం అంకెల గారడీయే తప్ప, సామాన్యుడి అభ్యున్నతికి తోడ్పడే బడ్జెట్ కాదని ఆయన అభివర్ణించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి, బలహీనవర్గాల ప్రయోజనాల దృష్ట్యా బడ్జెట్ కేటాయింపులను వెంటనే సవరించాలని, గ్రామీణాభివృద్ధి మరియు సామాజిక సంక్షేమానికి పూర్తి స్థాయిలో నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

# జన్నారంమండల సర్పంచుల ఫోరం కాంగ్రెస్ పార్టీదే

**జన్నారం 2 జనవరి (నేషనలిస్ట్ వాయిస్)**

జన్నారం మండలంలోని మెజారిటీ సర్పంచులున్న ఫోరం తమదేనని జన్నారం మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుదురే వెంకన్న తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జన్నారం మండలంలో ఉన్న 29 గ్రామపంచాయతీలకు గాను 21 మంది సర్పంచులు తమ కాంగ్రెస్ పార్టీ తరపున ఉన్న ఫోరంలో ఉన్నారని అన్నారు. ఒక పార్టీకి సంబంధించి కేవలం ఎనిమిది మందిని పెట్టుకొని ఒక సర్పంచ్ ఫోరం ను ఏర్పాటు చేసుకుని పత్రికా ప్రకటనలు ఇవ్వడం సరికాదన్నారు. టిఆర్ఎస్ హయంలోనే గ్రామ పంచాయతీలకు సంబంధించి అన్ని బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి దినేష్ పవర్, మాజీ సర్పంచ్ లు నందు నాయక్,కుర్రపోషం తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యతాగా బి ఫామ్ లు అందజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి ఫిబ్రవరి 02నేషనలిస్ట్ వాయిస్**

కల్వకుర్తి మున్సిపల్ ఎలక్షన్లో మొదటి ప్రాధాన్యతగా కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలకే మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులలకు 22 వార్డులకు గాను 20 బి ఫారం లు అందజేసిన, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్వకుర్తిలో అభివృద్ధిలో భాగంగా 15 కోట్లు కల్వకుర్తి మున్సిపాలిటీకి అభివృద్ధికి ఖర్చు చేయడం జరిగింది, ఇప్పటివరకు దాదాపుగా 2 ఎల్ల పరిధిలో 70 కోట్లు ఖర్చు చేయడం జరిగింది, వంద పడకల హాస్పిటల్ రోడ్లు ఇంకా కొన్ని పనులకు గాను శంకుస్థాపన చేసేది ఉందని ఎమ్మెల్యే చెప్పడం జరిగింది, ఆమనగల్లు కల్వకుర్తి రెండు మున్సిపాలిటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా గెలిపించి ఇవ్వాలని మున్సిపల్ అభివృద్ధి కి సహకరించి గెలిపించాలని తెలియజేశారు కనుక కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులందరి ని అత్యధిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్, చైర్ పర్సన్స్ ఆనంద్ కుమార్ రత్నమాల, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, కల్వకుర్తి మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ మెంబర్ జిల్లా రాములు, తిమ్మినోని పల్లి సర్పంచ్ శారదా.హరికిషన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులు ,యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# రాణి రుద్రమదేవిని సన్మానించిన మిట్టపల్లి ప్రవీణ్ కుమార్

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-02 నేషనలిస్ట్ వాయిస్**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సుల్తానాబాద్ మున్సిపల్ ఇంచార్జి రాణి రుద్రమదేవి సోమవారం సుల్తానాబాద్ కు విచ్చేసిన సందర్భంగా వారికి బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, పూసాల రోడ్డు బిజెపి కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి భారతీయ జనతా పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు..



# లక్ష్మీపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై రాజకీయ గ్రహణం

## పేదవాడి ఇంటి కళ నిర్వీర్యమేనా

## బేస్మెంట్ కు మొరం కొట్టడానికి కూడా రాజకీయమా

**చిన్నంబావి మండలంనేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన ఇటిక్యాల మహేష్ తన కొత్త ఇంటి బేస్మెంట్ నిర్మాణం భర్తీ చేయడం కోసం మొర్రం మట్టి నీ కొట్టుకుంటుంటే రాజకీయ రంగు పులిమి అధికార కాంగ్రెస్ నాయకులు మా పర్మిషన్ తోనే మొరం కొట్టుకోవాలి మీరు గ్రామంలో ఏదైనా సరే మా కనుసన్న లోనే జరగాలని వారిని బెదిరించడం జరిగింది. అయిన తన ట్రాక్టర్ సహాయం తో మొర్రం మట్టి కొట్టుకుంటున్న సందర్భంలో జెసిబి ని బంద్ చేయించి అదేవిధంగా ట్రాక్టర్లను కూడా బంద్ చేయించడం జరిగింది. కానీ మండల తాసిల్దార్ ని కలిసి ఇటిక్యాల మహేష్ మా ఇంటి నిర్మాణం కోసం మొర్రం మట్టి కొట్టుకోవడానికి పరిమిషన్ ఇవ్వమని అడగగా ఊర్లో ఎవరన్నా మొర్రం మట్టి కోట్టుకుంటే మీరు కూడా కొట్టుకోండి అని చెప్పడం జరిగింది. కానీ గ్రామంలో ఉండే రాజకీయ నాయకులు మాత్రం మా పర్మిషన్ లేకుండా ఎలా కొడతారో చూస్తామని బెదిరిస్తూ జెసిబిలను డ్రైవర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. స్థానిక ఎస్ఐ కి సమాచారం ఇచ్చిన ఫలితం మాత్రం శూన్యము అని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదెక్కడి న్యాయం సామాన్య జనాలు ఇల్లు నిర్మించుకోవడం ఎలా ఈ ప్రజాస్వామ్యంలో ఎవరికి నచ్చిన వ్యక్తికి వారు ఓటు వేసుకుని హక్కు రాజ్యాంగమే కల్పించినప్పటికీ కూడా ఇంకా మాకు ఓటు వేయలేదని కక్షపూరితంగా వ్యవహరిస్తూ మొరాన్ని అడ్డుకుంటే ఇదెక్కడి న్యాయం అని అడిగితే చిన్న చిన్న విషయాలను కూడా రాజకీయం చేస్తూ కేసుల పేరుతో వేధించాలని చూస్తున్నారు. చిన్నంబావి మండలం లో వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు మొరం మట్టిని కొట్టుకుంటున్న అధికారులు, రాజకీయ నాయకులు మాత్రం చోద్యం చూస్తున్నారు. కానీ లక్ష్మీపల్లి గ్రామానికి వచ్చే వరకు రాజకీయ కక్షాలు పులుముతున్నారు. కాలం ఎప్పుడూ కూడా ఒకే విధంగా ఉండదు ఇది ఎందుకు అర్థం చేసుకోలేకపోతున్నారు. ఈ నాయకులకు తెలవడం లేదా. అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కు మరియు సొంత గృహ నిర్మాణాలకు మట్టి కొట్టుకోవడం సర్వసాధారణం అన్ని





గ్రామాల్లో ఇదే నడుస్తుంది కానీ లక్ష్మీపల్లి గ్రామం వచ్చే వరకు రాజకీయంతో కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు. ఈ విషయంపై అధికారులు స్పందించి పేదవాళ్లు ఇంటి నిర్మాణం పై రాజకీయం చేయకుండా నివారించాలని కోరుతున్నారు.

# నిండు ప్రాణాన్ని బలి తీసుకున్న అపెక్స్ ఆసుపత్రి

## సరైన వైద్య సదుపాయాలు లేకనే చనిపోయాడు బంధువుల ఆరోపణ?

## మేడిపల్లి అపెక్స్ ఆసుపత్రి పై చర్యలు తీసుకోవాలని బంధువుల డిమాండ్..

**నేషనలిస్ట్ వాయిస్మేడిపల్లి, ఫిబ్రవరి 02**



గ్రేటర్ హైదరాబాద్ పరిధి బోడుప్పల్ సర్కిల్ మేడిపల్లి డివిజన్ వరంగల్ హైవే పై ఉన్న అపెక్స్ ఆసుపత్రి యాజమాన్యంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో కూడా ఆసుపత్రి పై అనేక ఫిర్యాదులు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు లేకపోయినా పేషెంట్లను అడ్మిట్ చేసుకుని వ్యాపారం చేస్తున్నారని ఆరోపణలు వినబడుతున్నాయి మెడికల్ మార్కెటింగ్ ఆఫీసర్లను నియమించి 30 శాతం కమిషన్లు ఇస్తూ దళారీ పద్ధతిలో వైద్య వ్యాపారం సాగిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. పూర్తి చికిత్స అందిస్తామని హామీ ఇచ్చి సరైన వైద్యం అందకపోవడంతో ఇప్ప శ్రీనివాస్ అనే వ్యక్తి ఇప్పుడు నిండు ప్రాణం కోల్పోయాడని బాధిత కుటుంబం వాపోతోంది. ఈ ఘటనపై హెల్త్ ఆఫీసర్లు విచారణ చేపట్టి హాస్పిటల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.




# పెద్దమారూర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

## గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ లక్ష్మయ్య

## గ్రామ ఉపసర్పంచ్ నరేష్ యాదవ్

**చిన్నంబావి మండలంనేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుంచి ఎంపికైన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మలక్ష్మయ్య, ఉప సర్పంచ్ నరేష్ యాదవ్ హాజరై భూమి పూజ చేశారు. నూతనంగా చేపట్టనున్న రోడ్డు నిర్మాణంతో గ్రామంలో మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పురేందర్ నాయుడు, కే.విష్ణు, మాజీ చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి, హనుమంత రావు, మాజీ సర్పంచ్ కల్వకోల్ హుస్సేనయ్య, ఎస్. బీముడు, పి. రాజ్ కుమార్, మోహన్ యాదవ్, కే. గోపాల్, కే. శివ, బాలస్వామి, రాముడు, కే. కురుమయ్య తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలు

## సీసీ కెమెరాల నిఘాలో పరీక్షల నిర్వహణ

**వరంగల్/నెక్కొండ 02 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్**

ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలలో ప్రయోగ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నాడు జిల్లా వ్యాప్తంగా 18 కేంద్రాల్లో జనరల్, ఒకేషనల్ ప్రయోగ పరీక్షలు రెండు పూటలా నిర్వహించబడ్డాయి. ఉదయం 9 గంటలకు నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు పరీక్షలు పకడ్బందీగా నిర్వహించబడ్డాయి. సీసీ కెమెరా నిఘాలో బోర్డు నిబంధనల మేరకు నిర్వహించినట్లు తెలిపారు. ఉదయం జనరల్ మొత్తం 669 విద్యార్థులకు గాను 654 హాజరు కాగా 14 గైర్హాజరయ్యారు. ఒకేషనల్ మొత్తం 509 విద్యార్థులకు గాను 438 మంది హాజరు కాగా 71 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జనరల్ మొత్తం 427 విద్యార్థులకు గాను 420 మంది విద్యార్థులు హాజరు కాగా 07 గురు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ మొత్తం 246 విద్యార్థులకు గాను 237 హాజరు కాగా 09 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షలను డీఈసీ సభ్యులు మాధవరావు, విజయ నిర్మల, ఫ్లయింగ్ స్క్వాడ్ బృదం ఖయ్యూమ్, కొమురా రెడ్డి తదితరులు పర్యవేక్షించి ఇంటర్మీడియట్ బోర్డుకు సంబంధిత రిపోర్టులు పంపించారు.



# జిల్లెల్ల గ్రామంలో అంగన్ వాడిల , బాల అమృతం పంపిణీ

**కల్వకుర్తి ఫిబ్రవరి 2నేషనలిస్ట్ వాయిస్**

కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో అంగన్వాడి స్కూల్లో గ్రామ సర్పంచ్ కొమ్మగోని రాజేశ్వరి రవి గౌడ్ ఉప సర్పంచ్ ఎముక రవి ఆధ్వర్యంలో బాల అమృతం, గుడ్లు, చిన్నపిల్లలు తల్లులకు,గర్భిణీ స్త్రీలకు, పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ తిరుపతి గౌడ్ టీచర్ లక్ష్మమ్మ వార్డు సభ్యులు జి నాగమణి మహేందర్ మౌనిక మల్లయ్య చేన్నమ్మ జంగయ్య యూత్ నాయకులు గుమ్మకొండ తేజ మహిళతల్లులు ప్రజలు పాల్గొనడం జరిగింది





# మేడిపల్లి ధరణి కాలనీ నూతన అసోసియేషన్ ఎన్నిక

## సభ్యులను సన్మానించిన తుంగతుర్తి రవి

**నేషనలిస్ట్ వాయిస్మేడిపల్లి ఫిబ్రవరి 2**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని 9 వ డివిజన్ మేడిపల్లి ధరణి కాలనీ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికలలో కాలనీ అధ్యక్షులుగా చింతం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా బీమిడి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా గూగులోతు చంద్రశేఖర్ లు గెలుపొందారు. ఈ సందర్భంగా విజేతలు.. కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి అసోసియేషన్ సభ్యులను శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేసి కాలనీ అభివృద్ధి కోసం తనవంతు సహాయంగా వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎలాంటి సమస్యలు ఉన్న వాటి పరిష్కార దిశగా సంబంధిత అధికారుల దృష్టి కి తీసుకువెళ్తానని అన్నారు.. ఈ కార్యక్రమం లో శ్రీలత భద్రు నాయక్, మనిరాం నాయక్, మహ్మద్ మజర్, నాగరాజు, కాలనీ మాజీ అధ్యక్షులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ ఎన్నికల బిజెపి సన్నాహక సమావేశం

## - మున్సిపల్ ఎన్నికలలో బిజెపి జెండా ఎగరాలి

## - ఎన్నికల ఇంచార్జ్ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-02 నేషనలిస్ట్ వాయిస్**







సుల్తానాబాద్ పట్టణంలోని మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్నికల ఇంచార్జ్ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ దేవి, జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి, జిల్లా ఇన్చార్జి రాజమౌళి గౌడ్, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపిలో అడుగుపెట్టిన ప్రతి ఒక్క కార్యకర్త ఆఖరి క్షణం వరకు పోరాడిన వ్యక్తి ఓడిన కూడా గెలిచినట్లే అని అన్నారు. టిఆర్ఎస్ పార్టీకి పది సంవత్సరాలు అవకాశం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి ముప్పై సంవత్సరాలు అవకాశం ఇచ్చారని అలాగే భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇస్తే మన సమావేశం బాగుపడుతుందని అలాగే ఊరు బాగుపడుతుందన్నారు. ఈ ఒక్కసారి ఒక్క అవకాశం ఇవ్వాలని అక్క చెల్లెలను అన్నతమ్ములను కోరారు. మున్సిపల్ లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు బీఫామ్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి,జిల్లా ఇంచార్జి రాజమౌళి గౌడ్,జిల్లా ఎన్నికల కన్వీనర్ మీసా అర్జున్ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రావు,జిల్లా ఉపాధ్యక్షుడు సౌదరి మహేందర్ ,కాసగోని నిర్మలా,మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు,మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ,రాజేంద్రప్రసాద్ ,నల్ల మనోహర్ రెడ్డి, కందునూరి కుమార్, మేకల సాయికిరణ్, వలస సాయికిరణ్ , వడ్లకొండ మహేష్ గౌడ్ చిట్టవేణి సదయ్య, లంక శంకర్ భూసారపు సంపత్, పదిహేను వార్డుల, అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు..

# అక్రమ నిర్మాణాలతో మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి

## అనుమతులకు మించి సెట్ బ్యాక్ లేని నిర్మాణాలు

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

**నేషనలిస్ట్ వాయిస్ మేడిపల్లి ఫిబ్రవరి 2**

జిహెచ్ఎంసి పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ 10లో రోజురోజుకు అనుమతులకు మించి సెట్ బ్యాక్ లేని అక్రమ నిర్మాణాలతో పాటు భారీ షెడ్ లు, కమర్షియల్ షెటర్స్, పెంట్ హౌస్ అక్రమ నిర్మాణాలతో నిర్మాణదారులు మున్సిపల్ ఆదాయానికి భారీగా గండికోడుతున్నారని ఇట్టి అక్రమ నిర్మాణాలు పరిశీలించి వీటిపై చర్యలు తీసుకోవాలని బోడుప్పల్ డిప్యూటీ కమిషనర్ కు మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ మిట్ట నరసయ్య గౌడ్ ఫిర్యాదు చేశారు. వివరాల మేరకు బోడుప్పల్ సర్కిల్ 10 పర్వతాపూర్ గ్రామం సత్యనారాయణపురం కాలనీలో రోడ్డు నెంబర్ 14లో అనుమతులకు మించి సెట్ బ్యాక్ లేని నిర్మాణం, సాయి ఐశ్వర్య కాలనీ 50 ఫీట్ మెయిన్ రోడ్డు సత్యనారాయణపురం రోడ్డు నెంబర్ 3లో సెట్ బ్యాక్ లేని కమర్షియల్ సెట్టర్స్ నిర్మాణం, పర్వతాపూర్ రాంనగర్ కాలనీలో నాలా బఫర్ జోన్ లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను పరిశీలించి వాటిపై తగు చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ కు మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ మిట్ట నరసయ్య గౌడ్ ఫిర్యాదు చేశారు.



# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

## - గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 28 ఫిర్యాదులు స్వీకరణ - జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 28 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించు కుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.



గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# 2026 కాలసూచిని విడుదల చేసిన చింతగూడ సర్పంచ్ సుతారి సుమలత వినయ్ కుమార్‌లు

**జన్నారం2జనవరి నేషనలిస్ట్ వాయిస్**

మంచిర్యాల జిల్లా జన్నారం మండల పరిధిలోగల చింతగూడ గ్రామపంచాయతీ సర్పంచ్ సుతారి సుమలత వినయ్ కుమార్ ల ఆధ్వర్యంలో 2026 సంవత్సర తెలుగు జాతీయ దినపత్రిక అయిన సోమవారం సాయంత్రం చింత కూడా సర్పంచ్ సుతారి సుమలత వినయ్ కుమార్ ల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుమలత మాట్లాడుతూ పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,అలాంటి వారికే ప్రజలలో పేరు ప్రాఖ్యాతులు లభిస్తాయని తెలిపారు. ప్రతి విషయంలోనూ రాత్రికేయులు క్లుప్తంగా విషయాలను తెలుసుకొని వారి పత్రికలలో ప్రచురించాలని సూచించారు. పాత్రికేయులు ప్రతి విషయంలోనూ ముక్కుసూటిగా వార్తలు వ్రాస్తూ ప్రజల మన్ననలు పొందినప్పుడే వారికి రాబోయే రోజులలో గౌరవం మర్యాదలు దక్కుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు సుతారి వినయ్ కుమార్, బంజారా సేవా సంఘం ఉత్సవ కమిటీ అధ్యక్షుడు లాకవత్ నందూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# గెలిచిన తరువాత పార్టీ వీడను - బీజేపీలోనే ఉంటా ప్రజలకు అంకిత భావంతో సేవ చేస్తా

## - బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థుల ప్రతిజ

**కరీంనగర్‌నేషనలిస్ట్ వాయిస్**

అయారాం గయారాం సంస్కృతితో రాజకీయాలు కంపుకొడుతున్న ఈ తరుణంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కార్పొరేటర్ అభ్యర్థులతో వినూత్న రీతిలో ప్రతిజ చేశారు. గెలిచిన తరువాత పార్టీని వీడనని, పార్టీకి అంకిత భావంతో పనిచేస్తానని, కరీంనగర్ అభివృద్ధితోపాటు దేశం కోసం, సమాజం కోసం పనిచేస్తానని ప్రతిజ చేయించారు. అభ్యర్థులు ప్రతిజ చేస్తున్నప్పుడు అక్కడున్న ప్రజలు చప్పట్లు కొడుతూ అభినందనలు తెలిపారు.

ఏమని ప్రతిజ చేయించారంటే అనే నేను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తానని, దేశం కోసం, సమాజం కోసం, ధర్మం కోసం పనిచేస్తానని, గెలిచిన తరువాత భారతీయ జనతా పార్టీలోనే కొనసాగుతానే తప్ప ఇతర పార్టీల్లోకి వెళ్లే ప్రసక్తే లేదని, నిరంతరం పార్టీ కోసం నిబద్ధతతో నిజాయితీతో అంకిత భావంతో పనిచేస్తానని దైవ సాక్షిగా, నాకు జన్మనిచ్చిన నా తల్లిదండ్రుల సాక్షిగా ప్రమాణం చేస్తున్నా.

# మున్సిపల్ ఎన్నికల విషయంలో ఎన్నికల నియమావలి పకడ్బందీగా అమలు

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి ఫిబ్రవరి**



మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసే ఔట్ సోర్సింగ్ , కాంట్రాక్టు, రిసోర్స్ పర్సన్స్ , ఉద్యోగులు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎట్టి పరిస్థితుల్లోనూ రాజకీయ పార్టీలు లేదా అభ్యర్థుల తరఫున ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనరాదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ ఉద్యోగులు తిరగడం, ప్రచారం చేయడం, రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని అన్నారు. అలాంటి చర్యలు గుర్తించినట్లయితే సంబంధిత ఉద్యోగులపై ఎన్నికల నియమావళి ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ఈరోజు అజింపేట సబ్ స్టేషన్ పరిధిలో మర్మాత్తుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపవేత

**నేషనలిస్ట్ వాయిస్అడ్డగూడూర్ మండలం ఫిబ్రవరి 02**



యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలం పరిధిలోని అజీంపేట సబ్ స్టేషన్ లో 03/02/2026 మంగళవారం రోజున రెండు ఫీడర్లకు డి రేపాక మరియు అజీంపేట ఫీడర్ల గ్రామాలకు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుంది అని అడ్డగూడూర్ విద్యుత్ ఏఈ భూక్యా ఉమా తెలిపారు ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ వేసవి కాలంలో సబ్ స్టేషన్ లో విద్యుత్ కు అంతరాయం కలగకుండా నాణ్యమైన విద్యుత్ అందిచడానికి ఇప్పుడు ఉన్న 5 ఏం వి ఏ పవర్ ట్రాన్సపార్మర్ స్థానం లో అదనపు 8 ఏం వి ఏ ట్రాన్సపార్మర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుంది అలాగే చిన్న చిన్న మార్మతులు కూడా చేయడం జరుగుతుంది కాబట్టి రెండు ఫీడర్ల గ్రామాల రైతులు, విద్యుత్ వినియోగదారులు మాకు సహకరించగలరు అని మనవి చేస్తున్నాము

# హుజూర్ నగర్ తెలుగు యువత పట్టణ అధ్యక్షునిగా నందిగామ నగేష్ నియామకం

**హుజూర్ నగర్; నేషనలిస్ట్ వాయిస్**



తెలుగుదేశం పార్టీ తెలుగు యువత హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షునిగా నందిగామ నగేష్ ను నియమిస్తున్నట్లు పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపారు. సోమవారం ముఖ్య నాయకుల అభిప్రాయాల మేరకు పార్టీని విస్తరించే కార్యక్రమంలో భాగంగా యువతను పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. నగేష్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా తెలుగు యువత పట్టణ అధ్యక్షునిగా నియమితులైన నందిగామ నగేష్ మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేస్తానని , తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వంశీ , బీసీ సెల్ రాష్ట్ర నాయకులు వల్లపు దాసు కోటయ్య , గౌడ్ , గరిడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి పోలగాని సురేష్ గౌడ్ , టిఎన్టియుసి నాయకులు గుండెబోయిన వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# సంఘబంధం భవనానికి శంకుస్థాపన

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఫిబ్రవరి 2**

నల్గొండ జిల్లా చండూరు మండలం బంగారుగడ్డ,ఉడుతలపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుండి రూ.20 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగింది.సంగబంధం భవనానికి ఉడతలపల్లి సర్పంచ్ కావలి శివాని సురేష్, బంగారుగడ్డ సర్పంచ్ బోయపల్లి సునీత భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యాదగిరి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొరిమి ఓంకారము, ఏపీఓ యాదయ్య, ఉపసర్పంచ్ శిలుముల రజిత రమేష్, సంగబంధం అధ్యక్షులు కావలి అలివేలు,వార్డు సభ్యులు కావలి అశోక్, కావలి యాదమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుసిపాక శంకర్,మహిళా సంఘం సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.





# లక్ష ముప్పై వేలు పట్టుకున్న పోలీసులు

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 2**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల మండలం, తంగళ్ళపల్లి బ్రిడ్జి వద్ద ఉన్న ఎూూ చెక్‌పోస్ట్ వాహన తనిఖీలు నిర్వహించబడినవి.ఈ సందర్భంగా ఖూ40 చీ 4315 నంబర్ గల కారును పోలీస్ బృందం ఆపి తనిఖీ చేయగా, కార్ డ్రైవర్/యజమాని మోహిత్ కుమార్ కారులో లెక్కలలో లేని మరియు అనుమానాస్పదమైన నగదు రూ. 1,30,000/- (రూపాయలు ఒక లక్ష ముప్పై వేలు మాత్రమే) తీసుకెళ్తున్నట్లు గుర్తించబడినది. ఇతను జగిత్యాల జిల్లా పోరండ్ల గ్రామానికి వెళుతున్నట్లు తెలిపినాడు. ఆ నగదు మొత్తాన్ని ఎన్నికల నిబంధనలు మరియు చట్టపరమైన విధానాల ప్రకారం, ఎూూ బృంద ఇన్‌చార్జ్ శ్రీ శ్రీకాంత్ పంచుల సమక్షంలో (పంచనామా సాక్షుల స్వాధీనం చేసుకోవడమైనది. ఆ నగదు యొక్క మూలం మరియు ఉపయోగ ఉద్దేశ్యం తెలుసుకునేందుకు తదుపరి విచారణ / దర్యాప్తు కొనసాగుతోంది. అని సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కే.కృష్ణ తెలిపినారు.



# దంతూరి అంజమ్మ దశదినకర్మలో బిజెపి రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్

**నేషనలిస్ట్ వాయిస్ వలిగొండ మండలం ఫిబ్రవరి 02**

వలిగొండ మండలంలోని దాసిరెడ్డి గ్రామానికి చెందిన రామన్నపేట సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య తల్లి దంతూరి అంజమ్మ దశదినకర్మ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బంధారపు లింగస్వామి ,బచ్చ శ్రీనివాస్ ,రమేష్ దంతూరి అంజమ్మ కుమారులు దంతూరి సత్తయ్య దంతూరి రాములు దంతూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.




# బిజెపి ఇంటింటి ప్రచారం

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఫిబ్రవరి 2**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ కేంద్రంలో 1వ వార్డులో బిజెపి పార్టీ అభ్యర్థి పందుల లింగమ్మ సత్యం గౌడ్,ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు.ప్రధాని నరేంద్ర మోడీ చేసే అభివృద్ధి పనులకను వార్డు లో గడప గడపకు వెళ్లి ఓటర్లకు వివరిస్తూ తమ ఓటు వేయాలని అభ్యర్థించారు. వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు బిజెపి పార్టీ తోనే సాధ్యం అన్నారు.వార్డు లో ఏ సమస్య ఉన్నా తప్పకుండా పరిష్కరిస్తామన్నారు.వార్డు అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామన్నారు.వార్డు లో తమ ప్రతి ఒక్కరు ఓటు వేసి అశ్వీర దించాలన్నారు.ప్రజా సేవా కోసమే పని చేస్తున్నామన్నారు.ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తానని ఒకటో వార్డు ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఓటిటిలో ట్రెండ్ అవుతున్న శంబాలా

ఆది సాయికుమార్ నటించిన మిస్టిల్ థ్రిల్లర్ మూవీ 'శంబాల'. గతేడాది చివర్లో విడుదలైన ఈ సినిమా జనవరి 22న ఆహా వేదికగా ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చింది. తాజాగా ఈ చిత్రం ఓటీటీలో రికార్డు సృష్టించింది. 10 రోజుల్లో 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ దాటి అత్యధికంగా వీక్షించిన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. ప్రేక్షకులకు చిత్రబృందం కృతజ్ఞతలు తెలిపింది. యుగంధర్ ముని దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అర్చన అయ్యర్ హీరోయిన్. కథేంటంటే..: 1980వ దశకం నేపథ్యంలో సాగే కథ ఇది. వెయ్యేళ్ల చరిత్ర ఉన్న ఓ ఊరు శంబాల. అక్కడ ఆకాశం నుంచి ఓ ఉల్క పడుతుంది. అప్పటినుంచి ఊరిలో అనూహ్యమైన సంఘటనలు జరగడం మొదలవుతాయి. ఉన్నట్టుండి ఎవరో ఒకరు విచిత్రంగా ప్రవర్తిస్తూ హత్యలు చేస్తారు, ఆత్మహత్యలకు పాల్పడతారు. దాంతో బండ భూతం ఆవహించిందంటూ ఊరి జనం భయంతో వణికిపోతుంటారు. మూఢ నమ్మకాలు రాజ్యమేలుతాయి. ఆ రహస్యాలను ఛేదించేందుకు ప్రభుత్వం విక్రమ్ (ఆది సాయి కుమార్) అనే యువ శాస్త్రవేత్తని ఆ గ్రామానికి పంపిస్తుంది. సైన్స్‌నే నమ్ముకుని విధులు నిర్వర్తించే విక్రమ్ ఆ ఊళ్లో జరుగుతున్న సంఘటనల వెనక రహస్యాల్ని ఛేదించాడా? ఆ ఊరిలో కనిపించిన దేవి (అర్చన అయ్యర్) ఎవరు? విక్రమ్ నమ్ముకున్న సైన్స్‌కీ, ఊరి చరిత్ర వెనకున్న శాస్త్రానికి మధ్య సంఘర్షణ ఎలా సాగిందన్నది మిగతా కథ.




# మూవీగా వస్తోన్న మిర్జాపూర్ వెబ్ సీరిస్

యాక్షన్ క్రైం థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచిన ఫ్రాంచైజీ సిరీస్ మీర్జాపూర్. ఈ సిరీస్‌లో ఇప్పటికే మూడు సీజన్లు సందడి చేశాయి. పవర్ ఫుల్ క్యారెక్టర్లతో సాగే మూడు సీజన్లకు ప్రేక్షకుల వద్ద నుంచి అదిరిపోయే స్పందన వచ్చింది. కాగా ఈ యూనివర్స్‌ను మరింత ఎక్కువ మంది ప్రేక్షకులకు అందించేందుకు మేకర్స్ సరికొత్త ప్లాన్‌తో వస్తున్నారు. మీర్జాపూర్ ఇక ఫీచర్ ఫిల్మ్‌గా రానుంది. ఈ సినిమా కథను థియేటర్లలో అద్భుతమైన థియాట్రికల్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా డిజైన్ చేశారని ఇన్‌సైడ్ టాక్. మీర్జాపూర్ ది ఫిల్మ్ అధికారికంగా షూటింగ్ పూర్తి చేసుకుంది. ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకున్న ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉందని తెలియజేశారు. క్రైం సాగాను బిగ్ స్క్రీన్‌పై ఎలా చూపించబోతున్నారని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్. ఈ చిత్రంలో పాపులర్ యాక్టర్లు పంకజ్ త్రిపాఠి, అలీ ఫజల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గుర్మీత్ సింగ్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రానికి పునీత్ కృష్ణ కథనందిస్తున్నారు. ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రితేశ్ సిధ్వానీ, ఫర్హాన్ అక్తర్ నిర్మిస్తున్నారు. విడుదలకు సంబంధించిన వివరాలపై త్వరలోనే క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్. గుర్మీత్‌సింగ్, ఆనంద్ అయ్యర్ సంయుక్తంగా దర్శకత్వం వహించిన మీర్జాపూర్ వెబ్ సిరీస్‌లో పంకజ్ త్రిపాఠి, శ్వేతా త్రిపాఠి, అలీ ఫజల్, హర్షిత గౌర్, విజయవర్మ తదితరులు నటించారు.



# జైలర్-2లో షారూఖ్ ఖాన్

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కాంపౌండ్ నుంచి రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ క్రేజీ సీక్వెల్ జైలర్ 2. తలైవా టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఈ చిత్రానికి కోలీవుడ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. సీక్వెల్‌లో శివరాజ్‌కుమార్, మోహన్ లాల్ పాత్రలు రిపీట్ కానున్నాయని ఇప్పటికే వార్తలు వచ్చాయి. మరోవైపు తాజాగా బాలీవుడ్ బాద్ షా షారుక్ ఖాన్ ఇందులో కీలక పాత్రలో నటిస్తున్నాడని అప్‌డేట్ కూడా వచ్చింది. కాగా దీనిపై అఫీషియల్ న్యూస్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. జైలర్ 2 నెక్ట్స్ షెడ్యూల్ ముంబైలో జరుగనుంది. తాజా సమాచారం ప్రకారం వచ్చే వారం షురూ కానున్న ఈ షెడ్యూల్‌లో షారుక్ ఖాన్ జాయిన్ అవ్వబోతున్నాడు. ఈ షెడ్యూల్‌లో షారుక్‌ఖాన్‌పై వచ్చే కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. మొత్తానికి నెల్సన్ దిలీప్ కుమార్ షారుక్ ఖాన్‌ను ఎలాంటి స్పెషల్ రోల్‌లో చూపించబోతున్నాడు.. తలైవా, షారుక్ ఖాన్ కాంబోలో సీన్లుంటాయా..? అన్నది తెలియాల్సి ఉంది. సిల్వర్ స్క్రీన్‌పై ఇద్దరు స్టార్ యాక్టర్లను చూసేందుకు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్, అభిమానులు. జైలర్ 2ను 2026 జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని ఇప్పటికే రజినీకాంత్ క్లారిటీ కూడా ఇచ్చాడని తెలిసిందే. సీక్వెల్‌లో బాలీవుడ్ భామ విద్యాబాలన్‌తోపాటు కోలీవుడ యాక్టర్ సంతానం కీలక పాత్రల్లో నటిస్తున్నారని తెలుస్తుండగా.. మరి రాబోయే రోజుల్లో ఈ స్టార్ యాక్టర్లపై అఫీషియల్ అప్‌డేట్ ఏమైనా ఇస్తారేమో చూడాలి. జైలర్ ఫస్ట్ పార్టులో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి, మోహన్ లాల్, శివరాజ్ కుమార్, తమన్నా కీలక పాత్రల్లో నటించారని తెలిసిందే. సీక్వెల్‌లో ఎవరెవరుండబోతున్నారన్నదానిపై మేకర్స్ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.



# అతడి ప్రవర్తన చూసి దూరం పెట్టాను

## మాజీ ప్రియుడి గురించి మృణాల్ కామెంట్స్

కొన్ని రోజులుగా ప్రేమ, పెళ్లి అంశాల్లో వరుసగా వార్తల్లో ఉంటున్నారు నటి మృణాల్ ఠాకూర్. తాజాగా ఆమె తన మాజీ ప్రేమికుడి గురించి చెప్పి మరోసారి నెట్టింట వైరల్‌గా మారారు. అతడితో బంధం ముగిసిపోయినందుకు తానేమీ బాధ పడలేదని తెలిపారు. ఆమె నటించిన తాజా చిత్రం 'దో దీవానే శహర్ మే' ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన మాజీ ప్రేమికుడి గురించి ప్రస్తావించారు. నాకు దూకుడు ఎక్కువని నాతో ఉండలేనని బ్రేకప్ చెప్పాడు. నేను యాక్టింగ్ చేయడం కూడా తనకు నచ్చలేదు. విడిపోవడానికి అది కూడా ఓ కారణం. బ్రేకప్ చెప్పినందుకు నేనేం బాధపడలేదు. తన మనస్తత్వం గురించి జాలి పడ్డాను. అలాంటి వాళ్లతో కొనసాగడం కూడా కష్టమే. అందుకే విడిపోయాం. అలాంటివాళ్లతో ఉంటే భవిష్యత్తులో పిల్లలు కూడా అదే భావనలతో పెరుగుతారు. అది నాకు ఇష్టం లేదని మృణాల్ తెలిపారు.కొన్ని నెలలుగా మృణాల్ డేటింగ్ వార్తలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. నటుడు ధనుష్ తో ఆమె రిలేషన్‌లో ఉన్నట్లు ప్రచారం జరిగింది. ధనుష్ తనకు మంచి స్నేహితుడంటూ ఆ ప్రచారాన్ని మృణాల్ ఖండించారు. తర్వాత టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ తో ఆమె డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. వీటిపై స్పందిస్తూ.. 'ఇలాంటి రూమర్స్ వినడానికి కూడా హాస్యాస్పదంగా ఉంటాయి. వాళ్లు వార్తలు సృష్టిస్తుంటారు. వాటిని చూసి నేను నవ్వుకుంటాను. ఫ్రీ పీఆర్ స్టంట్స్ ఇవి' అంటూ వాటికి చెక్ పెట్టారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYA-